

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 146 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 30 మే 2026 | వెల : 4/-

**విలేకరులు కావలెను**

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




## కేదారనాథ్‌లో వీఐపీ దర్శనాలకు చెక్

- ఇకపై ఎవరైనా రూ.1100 టికెట్ తీసుకుంటేనే ఎంట్రీ!
- కేదార్‌నాథ్‌లో ఇకపై రూ.1100 టికెట్
- వీఐపీ సంస్కృతికి చెక్ పెట్టేలా ఆలయ కమిటీ కీలక నిర్ణయం

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు

# ముహూర్తం ఫిక్స్

- జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇళ్లను ప్రారంభించనుంది.
- ఆ రోజే రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం.
- సెకండ్ ఫేజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం
- తొలి విడతలో కేటాయించిన ఇళ్లల్లో లక్ష ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకోగా..
- జూన్ 1న గృహప్రవేశాలు చేయనున్నారు



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్ చేసింది. జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇళ్లను ప్రారంభించనుంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆ రోజున ఆసిఫాబాద్ జిల్లా కెరమరి మండలం కొరారి గ్రామంలో రెండో విడత ఇళ్లను మంజూరు చేయనున్నారు. సెకండ్ ఫేజ్ కింద రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన చాలామంది పేదలు రెండో విడత ఇళ్ల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఎట్టకేలకు ప్రభుత్వం మంజూరు చేయనుండటంతో ఫుల్ ఖుషీ - మిగతా3లో

## హైదరాబాద్ పరిధిలో ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు

# సర్కార్ గ్రీన్‌సిగ్నల్

- జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం పైలట్ ప్రాజెక్టు కింద 12వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి
- ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ

హైదరాబాద్

సొంతింటిలో నివసించాలనేది అనేక మంది పేదల కల. దీనిని సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. ఇప్పటికే తొలివిడతో చాలావరకు ఇళ్లు పూర్తయ్యి ప్రారంభోత్సవాలు చేసింది. అయితే రాజధాని - మిగతా3లో



## ప్రధాని మోదీకి తన ప్రభుత్వ మనుగడపై తప్ప, విద్యార్థుల భవిష్యత్‌పై శ్రద్ధ లేదు

- సీబీఎస్ఈ వివాదంపై ప్రధాని మోదీ మౌనం
- కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోని వైనం
- దీనిపై మండిపడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

## దేశంలో నైరుతి రుతుపవనాలు

- ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలు: ఐఎండీ
- ఈశాన్య ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదు
- మిగిలిన ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం ఉండొచ్చని అంచనా



## సెక్యులర్ ఓటు బ్యాంకును

# తొలగించే కుట్ర



- పీసీసీ చీఫ్ ఆరోపణ
- గాంధీభవన్‌లో సర్‌పై అవగాహన తరగతులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ
- కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న సర్‌పై నాయకులకు అవగాహన
- బీజేపీపై విమర్శలు చేసిన పీసీసీ చీఫ్

హైదరాబాద్

సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోందని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న సర్‌పై పార్టీ నాయకులకు అవగాహన కల్పించేందుకు గాంధీభవన్‌లో పీసీసీ రాజకీయ వ్యవహారాలు, అడ్వైజరీ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఏఐసీసీ శిక్షణ విభాగం నుంచి - మిగతా3లో

## 'రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3నెలల్లోపు వెలువరించాలి'



- హైకోర్టుల్లో విచారణల జాప్యంపై సుప్రీం
- బెయిల్ దరఖాస్తులపై విచారణ పూర్తైన రోజే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశం
- బెయిల్ లేదా శిక్ష నిలుపుదలకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే సంబంధిత జైలు అధికారులకు పంపాలన్న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం

## 'కూటమి ప్రభుత్వం మహిళల్ని

# ఓటు బ్యాంకుగా కాదు



- విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోంది'
- మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిదన్న మంత్రి
- మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా అభివర్ణించిన అనిత

హైదరాబాద్

ఎన్డీఏ కూటమి మహిళల్ని ఓటు బ్యాంకుగా కాకుండా విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోందని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిదని వ్యాఖ్యానించారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్త ఎంతోసెంటిమెంటుగా భావించే మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా మంత్రి అభివర్ణించారు. ఎన్టీఆర్ మహిళలకు ఆత్మగౌరవాన్ని కల్పించారని మంత్రి అనిత గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు మహిళలకు ఆర్థిక గౌరవం కల్పించారని కొనియాడారు. బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలుగుదేశం ఓ ముందడుగు వేసిందని వివరించారు. ఇతర రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీని అనుసరించాలని హోంమంత్రి అనిత ఈ సందర్భంగా హితవు పలికారు. "కూటమి ప్రభుత్వం - మిగతా3లో



## క్వాడ్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

- చైనా విమర్శలకు భారత్ కౌంటర్
- క్వాడ్ కూటమి ఇండో పసిఫిక్‌లోని ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తుందన్న భారత్
- ఏ దేశానికి వ్యతిరేకంగా కాదని వెల్లడి
- క్వాడ్ కూటమిపై చైనా విమర్శలను తిప్పికొట్టిన ఇండియా
- ఇండో పసిఫిక్ ప్రజల ప్రయోజనాల కోసం క్వాడ్

## ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు

# త్వరితగతిన చేపట్టాలి



- సీఎం చంద్రబాబు
- గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటుపై సమీక్ష నిర్వహించిన సీఎం
- 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా చర్యలు
- కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు వెల్లడించిన చంద్రబాబు

హైదరాబాద్

ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి ఆ మేరకు విద్యుత్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అదే విధంగా ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు త్వరితగతిన చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు. మొత్తం 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలారైజేషన్ జరగాలని చంద్రబాబు సూచించారు. - మిగతా3లో

# క్వాడ్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదు

క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదని భారత్ స్పష్టం చేసింది. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి ఫలితాలను సాధించడంపై క్వాడ్ కూటమి దృష్టి సారించిందని పేర్కొంది. ఆచరణాత్మక కార్యక్రమాల ద్వారా కీలకమైన ప్రాంతీయ, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడమే లక్ష్యంగా క్వాడ్ పనిచేస్తుందని తెలిపింది. వాతావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణ, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో ఈ కూటమి అనేక కార్యక్రమాలను చేపట్టిందని స్పష్టం చేసింది. ఈ మేరకు వీక్లీ ప్రెస్ బ్రీఫింగ్‌లో భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వ్యాఖ్యానించారు. "క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని ప్రజల ప్రయోజనాల కోసం కలిసి ప్రాజెక్టులు చేయడమే క్వాడ్ గ్రూప్ లక్ష్యం. క్వాడ్ వాతావరణ పరిరక్షణ, ఆరోగ్యం, విపత్తుల నిర్వహణ, అనేక ఇతర రంగాల్లో ప్రాజెక్టులు, కార్యక్రమాలను చేపట్టింది. అందుకోసం క్వాడ్ కూటమి కార్యకలాపాలపై ఇటీవల విడుదల చేసిన ఉమ్మడి ప్రకటన, ఫ్యాక్ట్ షీట్‌ను ఓ సారి పరిశీలించాలి. క్వాడ్‌కు విస్తృతమైన అజెండా ఉంది. క్వాడ్ కూటమిలోని నాలుగు దేశాలతో పాటు ఆ ప్రాంతంలో తమతో కలిసి పనిచేస్తున్న దేశాల ప్రజలకు ప్రయోజనాలు అందించడమే క్వాడ్ లక్ష్యం." అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. మూడో దేశాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రత్యేకంగా కూటమి కట్టడానికి, కూటముల మధ్య ఘర్షణలకు తాము వ్యతిరేకమని చైనా ఇటీవలే పేర్కొంది. క్వాడ్‌ను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేసింది. ఈ క్రమంలో క్వాడ్ కూటమిపై ఇండియా వైఖరిని తాజాగా భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలియజేశారు.




క్వాడ్ కూటమిపై భారత్ వైఖరిని పునరుద్ఘాటించారు. పరోక్షంగా చైనా విమర్శలను తిప్పికొట్టారు. క్వాడ్ కూటమి ఏ దేశానికి వ్యతిరేకం కాదని స్పష్టతనిచ్చారు.

### చైనాకు నాలుగు రోజుల క్రితమే భారత్ కౌంటర్

కాగా, చైనా వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మంగళవారమే స్పందించింది. ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంత సమస్యలను పరిష్కరించడానికి క్వాడ్ ఏర్పడలేదని స్పష్టం చేసింది. ఈ నాలుగు దేశాల కూటమి చాలా కాలంగా పనిచేస్తోందని తెలిపింది. కొవిడ్-19 మహమ్మారి సమయంలో వ్యాక్సిన్‌లను అందించడానికే క్వాడ్ దేశాలు ఏకమయ్యాయని గుర్తు చేసింది. ఈ మేరకు క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం జరిగిన బ్రీఫింగ్‌లో ఎంఈఏ అదనపు కార్యదర్శి నాగరాజ్ నాయుడు వివరణ ఇచ్చారు.

### కాంగోకు భారత్ మానవతా సాయం

మరోవైపు బుండిబుగ్యో రకం ఎబోలా వైరస్ వ్యాప్తితో సతమతమవుతున్న కాంగోను ఆదుకునేందుకు భారత్ ముందుకొచ్చింది. ఈ వైరస్ వ్యాప్తిని ఎదుర్కోవడంలో సహాయపడటానికి భారత్ అధికారికంగా ఆఫ్రికాకు తన తొలి విడత అత్యవసర వైద్య సామగ్రిని పంపింది. ఆఫ్రికాకు మానవతా సాయాన్ని విజయవంతంగా పంపించామని ఎంఈఏ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ ప్రజారోగ్య సంక్షోభ సమయంలో ఆ ఖండానికి అండగా నిలబడటానికి దిల్లీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

"ఆఫ్రికాకు అత్యవసర వైద్య సామగ్రిని పంపాము. ఈ సామగ్రిని ఉగాండాలోని భారత హైకమిషనర్ అందజేశారు. ఆఫ్రికా ఖండంలోని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితికి సంబంధించి మేము మా వంతుగా అన్ని విధాలుగా మరింత సహాయం చేయడానికి ఎదురుచూస్తున్నాం. " అని రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

### భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆఫ్రికా

అయితే బుధవారం అత్యవసర ఔషధ సరఫరాలు అందిన నేపథ్యంలో ఆఫ్రికా వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాలు (ఆఫ్రికా సీడీసీ) భారత ప్రభుత్వానికి, దేశ పౌరులకు బహిరంగంగా కృతజ్ఞతలు తెలిపాయి. కాంగోలో ఎబోలా వ్యాప్తిని అడ్డుకునేందుకు భారత ప్రభుత్వం, ప్రజలు ఉదారతతో విరాళంగా ఇచ్చిన అత్యవసర ఔషధ సరఫరాలను స్వాగతిస్తున్నామని పేర్కొన్నాయి. ఆఫ్రికా పౌరుల ప్రాణాలను కాపాడటానికి, ఆరోగ్య భద్రత కోసం భారత ప్రభుత్వం అందిస్తున్న నిరంతర మద్దతు, నిబద్ధతకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎక్స్‌లో పోస్ట్ పెట్టాయి.

## ప్రధాని మోదీకి తన ప్రభుత్వ మనుగడపై తప్ప,

# విద్యార్థుల భవిష్యత్‌పై శ్రద్ధ లేదు

సీబీఎస్ఈ వివాదంపై ప్రధాని మోదీ మౌనంగా ఉండడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మౌనంగా ఉండడం, కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, ఆయనకు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ కంటే, తన ప్రభుత్వ మనుగడే ముఖ్యమని అర్థమవుతోందని అన్నారు.

రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టి, దానికి సంబంధించిన మీడియా కథనాలను కూడా జత చేసి, వాటిని ప్రజలు అందరూ జాగ్రత్తగా చదవాలని కోరారు. సీబీఎస్ఈ 'ఓఎస్ఎం' కోసం జూజువీూ కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వడంపై మొదటి రోజు నుంచే తాను స్వతంత్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే దేశంలోని యువతకు అసలు నిజం తెలుసుకునే హక్కు ఉందన్నారు. "సీబీఎస్ఈ కంప్యూటర్ స్క్రీన్ ఆధారిత మార్కింగ్ (ఓఎస్ఎం) టెండర్ల కోసం మూడుసార్లు పిలిచింది. మొదటిసారి ఒక్కరు కూడా టెండర్ వేయలేదు. రెండోసారి సరైన అర్హత ఉన్నవారెవరూ రాలేదు. చివరకు, మూడోసారి జూజువీూ కంపెనీకి టెండర్ వచ్చేలా, అర్హతలను, నిబంధనలను, సాంకేతిక ప్రమాణాలను మార్చారు. స్కానింగ్ క్వాలిటీ (రిజల్యూషన్?) కూడా తగ్గించారు. రోబోటిక్ స్కానర్ ఉండాన్న నిబంధనను తీసేశారు. సీఎంఎంఐ సర్టిఫికేషన్ స్థాయిని లెవెల్? 5 నుంచి లెవల్? 3కి తగ్గించారు. జవాబు పత్రాల మూల్యాంకనంలో తప్పులు జరిగితే వేసే జరిమానాలను కూడా రద్దు చేశారు. భారతదేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ అయిన టీసీఎస్ మూడో రౌండ్?లో అర్హత సాధించినప్పటికీ ఓడిపోయింది. కానీ గతంలో ఘోరమైన వైఫల్యాల రికార్డు ఉన్న జూజువీూ కంపెనీ మాత్రం టెండర్ దక్కించుకుంది. మరి ఈ రోజు సీబీఎస్?ఈ విద్యార్థులు దేని గురించి ఫిర్యాదు చేస్తున్నారు? సరిగ్గా స్కాన్ చేయని జవాబుపత్రాలు, పేజీలు కనిపించకపోవడం,



పనిచేయని ఎవాల్యుయేషన్? పోర్టల్ గురించే కదా!" అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

### దీనికి బాధ్యులు ఎవరు?

దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందు, కనీసం ఒకటి లేదా రెండేళ్లపాటు మరింత ప్రిపరేషన్ అవసరమని ఉపాధ్యాయులు సీబీఎస్?ఈని హెచ్చరించినప్పటికీ, తొందరపాటుతో దీనిని ముందుకు నెట్టారని రాహుల్? అన్నారు. "అందుకే నేను మళ్లీ అడుగుతున్నాను. జూజువీూ కంపెనీనే గెలవాలని ఎవరు అనుకున్నారు? ఆ కంపెనీ అర్హత సాధించేవరకు ఎవరు నిబంధనల స్థాయిని ఒక్కో మెట్టు తగ్గించారు? దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సీబీఎస్?ఈ స్పందిస్తూ అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని చెబుతున్నారు. ఇది సరైన సమాధానం కాదు. ఇది బాధ్యతారాహిత్యం. ఈ పనిని సరిగ్గా చేయగల ఉత్తమ కంపెనీకి నిజాయితీగా కాంట్రాక్ట్? ఇచ్చారా? లేదా? అనేది అసలు ప్రశ్న? " అని రాహుల్ గాంధీ నిలదీశారు.

### 18.5 లక్షల మంది పిల్లల భవిష్యత్ ఏమిటి?

నిబంధనలను పూర్తిగా మార్చేసిన తర్వాత మాత్రమే అర్హత సాధించిన ఒక కంపెనీ చేతికి 18.5 లక్షల మంది పిల్లల భవిష్యత్‌ను అప్పగించారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రశ్నలు అడిగినందుకు నన్ను విమర్శిస్తున్న బీజేపీ మంత్రులకు నేను చెప్పేది ఒక్కటే. నేను మొదటి రోజు నుంచి స్వతంత్ర న్యాయ విచారణను డిమాండ్ చేస్తున్నాను. దీనిని కేవలం సీబీఎస్?ఈకే పరిమితం చేయకుండా, జూజువీూ కంపెనీకి ఇచ్చిన ప్రతి కాంట్రాక్ట్?పై విచారణ జరపాలి. మన యువతకు నిజం తెలియాలి. మోదీజీ సీబీఎస్?ఈ గందరగోళంపై మీ మౌనం, విద్యాశాఖ మంత్రిపై చర్యలు తీసుకోకపోవడం అనేది దేశానికి ఒక విషయాన్ని స్పష్టం చేస్తోంది. మీకు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం కాదు, కేవలం మీ ప్రభుత్వం పడిపోకుండా చూసుకోవడమే ముఖ్యం."

### ఆ కంపెనీ బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేశారా?

ఓఎస్ఎం కోసం సీబీఎస్ఈ జూజువీూ కంపెనీకి టెండర్ ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యునికేషన్స్) జైరామ్ రమేశ్ మండిపడ్డారు. "ఈ పరీక్ష నిర్వహణ కోసం కాంట్రాక్ట్ పొందిన జూజువీూ కంపెనీ బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేశారా ఈ కంపెనీని గతంలో 'గ్లోబరీనా' అని పిలేచవారని, అది అనేక వివాదాల్లో చిక్కుకుందని సీబీఎస్ఈకి తెలియదా? లేదా మోదీ ప్రభుత్వంలోని రాజకీయ పెద్దల నుంచి ఈ కాంట్రాక్ట్ జూజువీూ కంపెనీకే ఇవ్వాలని ఏమైనా ఒత్తిడి వచ్చిందా? సీబీఎస్ఈ ఈ విషయంలో నిజాలు దాచకుండా వెండర్ల ఎంపిక, నిబంధనల మార్పు, పరీక్షలకు ముందు జరిగిన బోర్డు సమావేశాల వివరాలు అన్నింటినీ బహిరంగపర్చాలి. బురదజల్లే రాజకీయాలు పక్కనపెట్టి, ప్రధానమంత్రి స్వయంగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి" అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

# దేశంలో నైరుతి రుతుపవనాలు

ఈ ఏడాది దేశంలో కురిసే నైరుతి రుతుపవనాల వర్షపాతం, దీర్ఘకాలిక సగటులో 90 శాతంగానే నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ సీజన్‌లో ఈశాన్య భారతంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ, దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కానున్నట్లు ×వీణ పేర్కొంది. నైరుతి రుతుపవనాల సీజన్‌కు సంబంధించి ప్రకటించిన రెండో ముందస్తు అంచనాలో ఈ వివరాలను ×వీణ వెల్లడించింది. ఏప్రిల్ 13న విడుదల చేసిన మొదటి అంచనాలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 92 శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పుడు ఆ అంచనాలను మరికాస్త తగ్గించడంతో రాబోయే రోజుల్లో వర్షభావ పరిస్థితులు ఉండే అవకాశం ఉందనే సంకేతాలను ×వీణ పంపింది.

### దీర్ఘకాలిక సగటుగా 90 శాతం వర్షం

వాతావరణ శాఖ డైరెక్టర్? జనరల్? డాక్టర్? మృత్యుంజయ్? మహాపాత్ర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, "జూన్?-సెప్టెంబర్? రుతుపవన కాలంలో దేశం దీర్ఘకాలిక సగటు(ూూూ) వర్షపాతంలో 90 శాతం వర్షాన్ని అందుకునే అవకాశం ఉంది. దీనికి ఎర్రర్ మార్జిన్ నాలుగు శాతంగా ఉంది" అని తెలిపారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. ప్రాంతీయ అంచనాల ప్రకారం, ఈశాన్య భారతదేశంలో దీర్ఘకాల సగటులో 94 నుంచి 106 శాతం మధ్య సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అయితే మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాలు, వాయువ్య భారతదేశం,



రుతుపవనాల ప్రధాన సమయంలో ఈ సారి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. జూన్? నెల అంచనాలను అందిస్తూ, దేశంలోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా, దీర్ఘకాల సగటులో 92 శాతం కంటే తక్కువగా ఉంటుందని మృత్యుంజయ్? తెలిపారు.

### సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు

మరోవైపు, జూన్? నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అంచనా వేసింది. "మధ్య, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది" అని మృత్యుంజయ్ అన్నారు. ఉత్తర్?ప్రదేశ్ ?, హర్యానా, పంజాబ్?, బిహార్?, ఒడిశా, ఛత్తీస్?గఢ్?, గుజరాత్?, ఆంధ్రప్రదేశ్?లలో సాధారణం కంటే ఎక్కువగ వడగాలుల వీచే అవకాశం ఉంటుందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలలో కూడా వడగాలుల తీవ్రత పెరిగే అవకాశం ఉంది. సముద్ర పరిస్థితులపై మృత్యుంజయ్ మాట్లాడుతూ, "తటస్థ ఈఎన్?ఎస్?ఓ పరిస్థితులు ఎల్?నినో వైపు మారుతున్నాయని తెలిపారు. జూన్? నాటికి ఎల్??నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం 82 శాతంగా ఉందని, జూలై, ఆగస్టు నాటికి 90 శాతానికి పైగా పెరుగుతుందని అన్నారు. రుతుపవన కాలమంతా తటస్థ హిందూ మహాసముద్ర ద్విధ్రువ(ఐఓడీ) పరిస్థితులు కొనసాగుతాయని చెప్పారు.

### మే నెలలో నాలుగు శాతం అధిక వర్షపాతం

ఇదిలా ఉండగా, జాతీయంగా మే నెలలో వర్షపాతం సాధారమం కంటే నాలుగు శాతం అధికంగా నమోదైందని ఐఎండీ తెలిపింది. మే 27 వరకు నమోదైన మొత్తం రుతుపవన వర్షపాతం సాధారణం కంటే ఒక శాతం అధికంగా ఉందని మృత్యుంజయ్? పేర్కొన్నారు. సాధారణంగా రుతుపవనాలు ప్రారంభమయ్యే తేదీ కంటే నాలుగు రోజుల ముందుగానే, మే 16న అండమాన్? నికోబార్? దీవుల్లోకి ప్రవేశించాయని ఆయన తెలిపారు. అప్పటి నుంచి అవి దక్షిణ అరేబియా సముద్రం, లక్షద్వీప్? ప్రాంతాలోకి విస్తరించాయని, వచ్చే వారంలోగా కేరళ, ఈశాన్య రాష్ట్రాల్లోకి ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఆయన చెప్పారు. అలాగే పశ్చిమ ఆటంకాలు, తూర్పు గాలుల ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో వాయువ్య భారతదేశం అంతటా తీవ్రమైన వేడి నుంచి ఉపశమనం లభిస్తుందని, అలాగే పలు ప్రాంతాల్లో ఉరుములు, ఈదురు గాలులు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది.

## కేదారనాథ్‌లో వీఐపీ దర్శనాలకు చెక్

పవిత్ర కేదార్‌నాథ్ క్షేత్రంలో ఇకపై వీఐపీ దర్శనాలకు చెక్ పడనుంది. సాధారణ భక్తుల దర్శన విధానం పూర్తిగా మారనుంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేదార్‌నాథ్ ధామ్‌లో రోజురోజుకూ భక్తుల రద్దీ బాగా పెరుగుతోంది. దీనికి తోడు వీఐపీల తాకిడి కూడా ఎక్కువ అవుతోంది. దీనితో ఒక పద్ధతిలో దర్శన ఏర్పాట్లు లేకపోవడంతో సాధారణ భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని సరిదిద్దడానికి బద్రీనాథ్- కేదార్?నాథ్ ఆలయ కమిటీ (బీకేటీసీ) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఒక కొత్త నిబంధనల పత్రాన్ని విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఇకపై భక్తులు ఆలయంలో సుగమ దర్శనం (సులువైన దర్శనం) చేసుకోవడానికి రూ.1100 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇకపై కేదారీశ్వరుడి సన్నిధికి వచ్చేవారు మంత్రులైనా, సెక్యూరిటీ గార్డులైనా, సాధారణ భక్తులైనా లేదా ఎంతటి ప్రముఖులైనా సరే, ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం కచ్చితంగా ఎంట్రీ స్లిప్ తీసుకోవాల్సి ఉంటుంది.

### భక్తుల సౌకర్యం కోసమే!

'కేదార్‌నాథ్‌లో వాతావరణం చాలా దారుణంగా ఉంటుంది. అయినప్పటికీ నిరంతరం భక్తుల సంఖ్య పెరుగుతోంది. వారు ఈ ప్రతికూల వాతావరణంలో గంటల తరబడి క్యూలైన్లలో వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అందుకే ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈ కీలక నిర్ణయం తీసుకున్నాం' అని ఆలయ కమిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్? సోహన్ సింగ్ రంగడ్? తెలిపారు. యాత్ర నిర్వహణ మరింత క్రమబద్ధంగా, సురక్షితంగా, సమయపాలనతో కూడినదిగా మార్చడమే ఈ కొత్త విధానం ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, నిర్ణీత ఫీజు చెల్లించిన భక్తులకు ఒక నిర్దిష్ట సమయం లోపలే సుగమ దర్శనం చేసుకునే సదుపాయం కల్పిస్తారు. దీని వల్ల గంటల తరబడి క్యూలైన్లలో నిలబడే ఇబ్బంది తప్పుతుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో ఉన్న యాత్రికులకు ఇది ఎంతో ఊరట కలిగిస్తుంది.

### పూజారుల పరిస్థితి ఏమిటి?

అయితే ఈ కొత్త విధానం అక్కడ ఉన్న పండాలు (పూజారులు), అక్కడున్న ఆశ్రితులపై కూడా ప్రభావం చూపనుంది. ఇదే ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఏళ్ల తరబడి వస్తున్న సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా, ఇకపై పూజారుల ద్వారా వచ్చే భక్తులు (ఆశ్రితులు) కూడా కొత్త నిబంధనల ప్రకారం, కచ్చితంగా ఎంట్రీ స్లిప్? తీసుకోవాలని రూల్ పెట్టారు. ఈ చర్యల ద్వారా ఆలయ నిర్వహణపై బీకేటీసీ పూర్తి నియంత్రణ సాధించడానికి ప్రయత్నిస్తోందని స్థానికులు భావిస్తున్నారు. మరోవైపు, ఈ కొత్త నిబంధనల వల్ల అక్కడ చాన్నాళ్లుగా ఉన్న వీఐపీ సంస్కృతికి అడ్డుకట్టపడుతుందని మరికొందరు ఆశిస్తున్నారు. అంటే, ఇకపై ఎవరి రికమండేషన్లు, రికార్డులు అవసరం లేదు. అలాగే ఎవరి ప్రభావాలు, ఒత్తిళ్లు లేకుండా కేవలం ఫీజు చెల్లించి హాయిగా దేవుని దర్శించుకునే అవకాశం లభిస్తుందని వారు అంటున్నారు. ఈ విధంగా ఆలయ కమిటీ తీసుకున్న తాజా నిర్ణయంపై భక్తుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెరుగైన నిర్వహణ, సురక్షితమైన యాత్ర అనుభవం కోసం ఇది ఒక మంచి ముందడుగు అని కొందరు భక్తులు కొనియాడుతుంటే, భక్తి పేరుతో సాధారణ భక్తులపై అదనపు ఆర్థిక భారం మోపడమేనని మరికొందరు విమర్శిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలపై సోషల్ మీడియాలోనూ జోరుగా చర్చలు జరుగుతున్నాయి. కాగా, ప్రస్తుతం కేదార్?నాథ్ ధామ్?లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. మంచుగాలులు వీస్తున్నాయి. అయినప్పటికీ భక్తులు మాత్రం భారీగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీకేటీసీ ప్రవేశపెట్టిన ఈ కొత్త నిబంధనలు రానున్న రోజుల్లో కేదార్?నాథ్? యాత్ర నిర్వహణ రూపురేఖలనే మార్చివేసే అవకాశం ఉంది.

## 'రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3నెలల్లోపు వెలువరించాలి'

హైకోర్టుల్లో విచారణలు, తీర్పుల్లో జాప్యంపై సుప్రీం కోర్టు కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వ్ చేసిన తీర్పులు గరిష్ఠంగా 3 నెలల్లోపు వెలువరించాలని ఆదేశించింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసుల్లో నిర్ణయాలు మరింత వేగంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఉద్ఘాటించింది. బెయిల్ దరఖాస్తులకు సంబంధించి కూడా అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. బెయిల్ దరఖాస్తులపై విచారణ పూర్తైన రోజే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. ఒకవేళ తీర్పును రిజర్వ్ చేస్తే, మరుసటి రోజు కచ్చితంగా తీర్పును వెలువరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నిర్దేశించింది. ఖైదీల విడుదలకు సంబంధించి పలు నిబంధనలు విధించింది. బెయిల్ లేదా శిక్ష నిలుపుదలకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే సంబంధిత జైలు అధికారులకు పంపాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఆ ఉత్తర్వులు అందిన వెంటనే, విచారణలో ఉన్న నిందితులను లేదా దోషులను సాధ్యమైనంత వరకు అదే రోజు లేదా మరుసటి రోజు జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. బెయిల్ ఉత్తర్వుల అమలుపై ట్రయల్ కోర్టు హైకోర్టుకు నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. కాగా, తాము జారీ చేసిన ఆదేశాల ఉద్దేశం ఏ ప్రత్యేక న్యాయమూర్తిపైనా, హైకోర్టు తీర్పుపైనా నిందలు వేసేందుకు కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది."ఝార్ఖండ్ హైకోర్టు తీర్పును 10 మంది దోషులపై కేసులను క్రిమినల్ అప్పీళ్ల కోసం రిజర్వ్ చేయడంతో ఈ విచారణ ప్రారంభమైంది. ఇలా మూడేళ్ల వరకు దీనిపై తీర్పులు వెలువడలేదు. దీంతో తీర్పు వెలువరించాలంటూ సుప్రీంకోర్టులో ఒక రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయగా, వెంటనే వారం రోజుల్లోనే ఝార్ఖండ్ హైకోర్టు 75 తీర్పులను వెలువరించింది. ఈ క్రమంలోనే దీనిని పెద్ద సమస్యగా భావించిన సుప్రీంకోర్టు, తీర్పుల జారీలో న్యాయ జాప్యాన్ని పరిష్కరించడానికి అన్ని హైకోర్టుల పనితీరును క్షుణ్నంగా సమీక్షించింది. ఆ తర్వాత, అన్ని హైకోర్టుల నుంచి సమాచారం స్వీకరించింది. దీనికి అన్ని హైకోర్టులు చాలా సహకరించాయి. చివరకు ఈ రోజు జాప్యాన్ని పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేశాయి. అలాగే వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. తీర్పులను రిజర్వ్ చేసిన మూడు నెలల్లోపు వాటిని వెలువరించడానికి హైకోర్టులు ప్రయత్నించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బెయిల్ విషయాలతో సహా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా హైకోర్టులను ఆదేశించింది. పిటిషన్ దారులు కూడా పారదర్శకతను కోరుకుంటున్న క్రమంలో తీర్పును రిజర్వ్ చేసిన తేదీని తమ వెబ్‌సైట్లలో ప్రదర్శించాలని హైకోర్టులను ఆదేశించింది. తీర్పు, తీర్పు వెలువరించిన తేదీ, తీర్పును అప్‌లోడ్ చేయాలని తెలిపింది. ఈ తీర్పు న్యాయ పంపిణీ వ్యవస్థలో ఎంతగానో దోహదపడుతుందని నేను భావిస్తున్నాను."

### సుప్రీం కోర్టు ఆదేశాలు

వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో 3 నెలల కంటే ముందే తీర్పులను ఆశిస్తున్నాం.

బెయిల్ దరఖాస్తులపై అదే రోజు తీర్పులు ప్రకటించడం ఆదర్శనీయమని, ఒక వేళ తీర్పు రిజర్వు చేస్తే మర్నాడే దానిని వెలువరించాలి.

బెయిల్‌పై తీర్పు వెలువడిన రోజునే జైలు అధికారులకు ఆర్డర్లను వెంటనే పంపించాలి.

విచారణలోని ఖైదీలను బెయిల్ లభించిన అదే రోజున, లేకపోతే మరుసటి రోజున విడుదల చేసేయాలి.

ట్రయల్ కోర్టులు నిబంధనలు పాటించిన వెంటనే ఆ విషయాన్ని సంబంధిత రాష్ట్ర హైకోర్టులకు తెలియజేయాలి.

తీర్పులో అమలు చేయాల్సిన భాగాన్ని మాత్రమే ఓపెన్ కోర్టులో వెల్లడించాలి.

ఇక తీర్పునకు గల కారణాలతో సహా పూర్తికాపీని ఏడు రోజుల్లోపు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

ఈ మార్గదర్శకాలను అమలు చేయడానికి సంబంధిత హైకోర్టుల వెబ్‌సైట్‌లో ఆయా చీఫ్ జస్టిస్‌ల పర్యవేక్షణలో తగిన మార్పులు చేయాలి.

తీర్పు రిజర్వు చేసిన మూడు నెలల్లో వెలువరించకపోతే, దానిని రిజిస్ట్రార్ జనరల్ సంబంధిత హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎదుటకు తీసుకెళ్లాలి. తీర్పు వెలువరించేందుకు చీఫ్ జస్టిస్ మరో రెండువారాల సమయం ఇవ్వొచ్చు. అప్పటి తీర్పు రాకపోతే కేసును మరో బెంచ్‌కు కేటాయించాలి.

వాదనలు ముగిసి తీర్పు తేదీని రిజర్వు చేస్తే, దానిని హైకోర్టు వెబ్‌సైట్‌లో స్పష్టంగా వెల్లడించాలి.

ఆయా హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్ ఈ మార్గదర్శకాలను తమ చీఫ్ జస్టిస్‌ల ముందుకు తీసుకెళ్లాలి.

2025లో ఝార్ఖండ్ హైకోర్టు వెలువరించిన తీర్పును వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడంపై వచ్చిన పిటిషన్‌ను విచారించి సుప్రీంకోర్టు ఈ మార్గదర్శకాలు జారీ చేసింది.

# హైదరాబాద్ పరిధిలో ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

నగరంలో నివసించే పేదల ఇళ్ల నిర్మాణానికి మరో కొత్త పనికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధి (క్యూర్)లో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్? ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఐజీ, ఎల్?ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు హౌసింగ్? బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం లక్ష ఫ్లాట్లను నిర్మించనుంది. దీనిలో భాగంగా పైలట్? ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎల్?ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్?, రూ. 5 లక్షల సబ్సిడీ ఇవ్వనుంది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో వీటిని నిర్మించనున్నారు. వివరాల్లోకి వెళితే

**కోర్ పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం**

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో హౌసింగ్ బోర్డు అఫర్డబుల్ ఫ్లాట్లు నిర్మించనుంది. కేపీహెచ్‌బీ, బాగ్‌లింగంపల్లి, తదితర ప్రాంతాల్లో గతంలో చేపట్టిన విధంగా ఎల్‌ఐజీ, ఎంఐజీ ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనుంది. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్లను నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అల్పాదాయ వర్గాలకు 70 వేలు, మధ్యతరగతి ప్రజలకు 30 వేల ఫ్లాట్లు నిర్మిస్తారు.

**హౌసింగ్ బోర్డు సొంత నిధులతో నిర్మాణం**

పైలట్ ప్రాజెక్టులో భాగంగా 12 వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను చేపట్టనుంది. ప్రభుత్వ బడ్జెట్‌తో సంబంధం లేకుండా హౌసింగ్ బోర్డు సొంత నిధులతోనే ఈ ప్రాజెక్టులు చేపట్టనుంది. ఎల్‌ఐజీ యూనిట్లలో భూమిని లబ్ధిదారులకు ఉచితంగా కేటాయిస్తారు. నిర్మాణ ఖర్చులో రూ. 5 లక్షల సబ్సిడీ ఇస్తారు.

**ప్రాజెక్టు వివరాలు త్వరలో**

హౌసింగ్ కమిషనర్, క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లు ఈ ప్రాజెక్టుల కోసం భూములు ఎంపిక చేసి టైటిల్ వివాదాలు, ఈసీ, రోడ్డ సదుపాయం వంటివి ముందుగానే క్షుణ్ణంగా పరిశీలించి కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సర్వే, నోటిఫికేషన్ల జారీ, విధివిధానాల ఖరారు వంటి అధికారాలను హౌసింగ్ బోర్డు వీసీకి ప్రభుత్వం అప్పగించింది. డబల్ బెడ్ రూం ఇళ్ల జీవోకు అనుగుణంగా టెండర్లు, ప్రొక్యూర్‌మెంట్ చేపట్టవచ్చని తెలిపింది. ఇటీవల మంత్రివర్గం తీర్మానం మేరకు గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాజెక్టుల పూర్తి వివరాలను హౌసింగ్ బోర్డు త్వరలో ప్రకటించనుంది.

**తొలివిడతలో 1.32 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి**

అయితే ఇటీవల రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి ఇందిరమ్మ ఇళ్లపై పలు వివరాలు తెలియజేశారు. రాష్ట్రంలో తొలివిడలో మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. వాటిని ఇప్పటి వరకు సుమారు 1.32 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాని తెలిపారు. జూన్? నెల పూర్తయ్యేనాటికి ఇంకో 72 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. రెండో విడత ఇళ్ల పథకాన్ని జూన్ 1న ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్? రెడ్డి ప్రారంభించనున్నారు. పైగా ఈ రెండో విడతో మరి కొన్ని అవకాశం కల్పించనున్నారు. ఒక్కొక్క నియోజక వర్గానికి 2 వేల ఇళ్లు మంజూరు చేయాలనే ఇటీవల కేబినెట్? సమావేశంలో నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇవ్వనున్నారు.

# ఎన్ఎమ్ఈవో-ఓపీ అమలులో తెలంగాణ టాప్

-మొదటిపేజీ తరువాయి

నుండి 2026 వరకు దేశవ్యాప్తంగా 2,73,084 హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేపట్టగా, అందులో 98,112 హెక్టార్లతో తెలంగాణ ఒక్కటే 36 శాతం వాటాను కలిగి ఉండటం రాష్ట్ర వ్యవసాయ రంగానికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 1.16 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగవుతుండగా, 79,448 మంది రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు.

మంత్రి మాట్లాడుతూ... ఈ విజయం కేవలం గణాంకాలకు మాత్రమే పరిమితం కాదన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలను స్వీకరిస్తూ ఆయిల్ పామ్ సాగు వైపు అడుగులు వేయడం వల్లే ఈ ఘనత సాధ్యమైందన్నారు. దేశంలో వంటనూనెల దిగుమతులపై ఆధారాన్ని తగ్గించి స్వయం సమృద్ధి సాధించాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు తెలంగాణ రైతులు విశేషంగా తోడ్పడుతున్నారని చెప్పారు.

దేశంలో ఎడిబుల్ ఆయిల్స్ అవసరం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగు వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుందని మంత్రి తెలిపారు. ఇతర నూనెగింజల పంటలతో పోలిస్తే అధిక దిగుబడి ఇచ్చే ఈ పంట రైతులకు స్థిరమైన, దీర్ఘకాలిక ఆదాయ వనరుగా మారిందన్నారు. ఒకసారి తోటను ఏర్పాటు చేస్తే సుమారు 30 సంవత్సరాలపాటు దిగుబడి అందే ఈ పంట ద్వారా రైతులు ఎకరాకు సంవత్సరానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు.

ఆయిల్ పామ్ రైతులకు మార్కెటింగ్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు. రైతులు పండించిన ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లు (ఎఫ్ఎఫ్‌బీ) ఆయిల్ పామ్ కంపెనీల ద్వారా నేరుగా కొనుగోలు చేయబడుతున్నాయని, దీంతో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందన్నారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలల ధర మెట్రిక్ టన్నుకు రూ.23,501గా ఉండటం రైతులకు మరింత ప్రయోజనకరంగా మారిందన్నారు.

అయితే, గతంలో అమలులో ఉన్న విధంగా కేంద్ర ప్రభుత్వం పామాయిల్‌పై 44 శాతం దిగుమతి సుంకాన్ని పునరుద్ధరిస్తే, దేశీయ ఆయిల్ పామ్ రైతులకు మరింత మేలు జరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. దిగుమతి సుంకం పెరగడం వల్ల దేశీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగి, ఆయిల్ పామ్ గెలల ధర మెట్రిక్ టన్నుకు రూ.25,000 వరకు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో రైతులకు మరింత అధిక ఆదాయం లభించడంతో పాటు, కొత్తగా ఎక్కువ మంది రైతులు కూడా ఆయిల్ పామ్ సాగు వైపు ఆకర్షితులయ్యే అవకాశం ఉందన్నారు. దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెరగడం, రైతుల ఆదాయం మెరుగుపడడం, దిగుమతులపై ఆధారపడటం తగ్గడం వంటి ప్రయోజనాలు కూడా కలుగుతాయని మంత్రి వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి వివరించారు. రైతులకు నాణ్యమైన మొక్కల సరఫరా, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థల ఏర్పాటుకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాలపాటు తోటల నిర్వహణకు ఆర్థిక సహాయం, అంతర పంటల సాగుకు ప్రోత్సాహకాలు, కోత పరికరాల కొనుగోలుకు ఎకరానికి రూ.51 వేల వరకు రాయితీ అందిస్తున్నామని తెలిపారు. అదనంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా పలు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పారు. ఈ చర్యలన్నీ రైతుల పెట్టుబడి భారం తగ్గించి, ఆయిల్ పామ్ సాగుపై విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు.

ఆయిల్ పామ్ సాగుకు అవసరమైన ప్రాసెసింగ్ మౌలిక వసతుల అభివృద్ధిపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు, సిద్దిపేట జిల్లాలో ఒకటి కలిపి మొత్తం మూడు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తున్నాయని చెప్పారు. వీటి గంటకు ప్రాసెసింగ్ సామర్థ్యం 150 మెట్రిక్ టన్నుల వరకు ఉందన్నారు. అదనంగా మరో ఏడు ప్రాసెసింగ్ మిల్లులు నిర్మాణ దశలో ఉన్నాయని, అవి పూర్తయిన తర్వాత రైతులకు మరింత సమీపంలోనే ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

ఆయిల్ పామ్ రంగం కేవలం రైతుల ఆదాయాన్నే పెంచడం కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. ప్రాసెసింగ్ మిల్లులు, రవాణా, కోత, నిల్వ, అనుబంధ కార్యకలాపాల ద్వారా వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు పరిశ్రమల అభివృద్ధికి కూడా ఈ రంగం దోహదపడుతోందన్నారు.

పంటల వైవిధ్యీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో మరో 85 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, దేశంలో వంటనూనెల స్వయం సమృద్ధి సాధించడం, గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేయడం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

"తెలంగాణ రైతన్న కృషి, పట్టుదల, ప్రభుత్వ ప్రోత్సాహం కలిసి వచ్చిన ఫలితమే ఈ అగ్రస్థానం. దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ నంబర్-1గా నిలవడం ప్రతి రైతుకు గర్వకారణం. రైతుల సంక్షేమం, ఆదాయ వృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అవసరమైన ప్రతి సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది" అని స్పష్టం చేశారు.

# జగన్ ప్రభుత్వంలో గనులశాఖ అక్రమాలు

## రూ.2,407 కోట్ల ఒప్పందాలకు లెక్కలు చెప్పాలని ఈడీ నోటీసులు

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో గనుల శాఖలో జరిగిన అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఒక సంచలన ప్రకటన విడుదల చేసింది. గనుల శాఖ మాజీ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడి, ప్రైవేట్ కంపెనీలతో చేతులు కలిపి నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారని ఈడీ స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన 3 ప్రముఖ కాంట్రాక్ట్ కంపెనీలు, వాటి నిర్వాహకుల ఇళ్లలో ఈ నెల 27న దేశవ్యాప్తంగా సోదాలు నిర్వహించినట్లు ఈడీ అధికారికంగా ప్రకటించింది. ఇసుక టెండర్ల కేటాయింపు ప్రక్రియలోనే నాటి అధికారులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కారని, కొన్ని నిర్దేశిత కంపెనీలకు మాత్రమే లబ్ధి చేకూర్చేలా గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి ఏకపక్షంగా వ్యవహరించారని ఈడీ తన ప్రకటనలో పేర్కొంది.

ఈ ఇసుక స్కామ్‌లో భారీ ఎత్తున నిధుల మళ్లింపు జరిగిందనే పక్కా సమాచారంతో, మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. హైదరాబాద్, జయపుర, కోయంబత్తూర్ వంటి ప్రముఖ నగరాల్లోని మొత్తం 8 కీలక ప్రాంతాలలో ఏకకాలంలో ఈ దాడులు జరిగాయి. ఇసుక తవ్వకాల కాంట్రాక్టులు దక్కించుకున్న ప్రతిమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, జీసీకేసీ ప్రాజెక్ట్స్, టర్న్‌కీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీల ప్రధాన కార్యాలయాలతో పాటు, వాటితో సంబంధం ఉన్న వ్యాపారవేత్తల బోయినపల్లి శ్రీనివాసరావు, అశోక్ కుమార్, అలాగే గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి నివాసాల్లో ఈ తనిఖీలు సుదీర్ఘంగా కొనసాగాయి.



భారీ ఎత్తున నగదు, సంపద స్వాధీనం: ఈ సుదీర్ఘ సోదాల్లో ఈడీ అధికారులు భారీ ఎత్తున నగదు, విలువైన సంపదను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో రూ.1.53 కోట్ల లెక్కల్లో లేని నగదుతో పాటు, సుమారు రూ.1.30 కోట్ల విలువైన వెండి బిస్కెట్లు, అధికారులు జప్తు చేశారు. వీటితో పాటు 1,800 డాలర్ల విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన పలు స్థిర, చరాస్తుల కీలక భూ పత్రాలు, బినామీ ఆస్తుల డాక్యుమెంట్లు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు, మొబైల్ ఫోన్లను ఈడీ సీజ్ చేసింది. పర్యావరణ నిబంధనలను, సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాలను బేఖాతరు చేస్తూ, నదీ పరీవాహక ప్రాంతాల్లో అనుమతించిన పరిమితి కంటే ఎక్కువ లోతుగా ఇసుకను తవ్వేసి తరలించారని ఈడీ నిర్ధారించింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ తవ్వకాలకు సంబంధించి సదరు కాంట్రాక్ట్ కంపెనీలకు గతంలో మైనింగ్ శాఖ జారీ చేసిన రూ.2,407 కోట్ల ఒప్పందాల ఉల్లంఘన డిమాండ్ నోటీసులపై పూర్తిస్థాయిలో లెక్కలు చెప్పాలంటూ ఈడీ అధికారులు ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తాము ఈ మనీలాండరింగ్ దర్యాప్తును మరింత వేగవంతం చేసినట్లు ఈడీ స్పష్టం చేసింది.

## సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోంది

-మొదటిపేజీ తరువాయి

వచ్చిన వారితో అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీలు నియోజకవర్గ బీఎల్ఏలకు శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ చేపట్టారు.

**సర్‌పై సమాలోచన కోసమే సమావేశం**

సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోందని.. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు బీజేపీ యత్నిస్తోందని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. బెంగాల్ తర్వాత పంజాబ్, తెలంగాణనే బీజేపీ టార్గెట్ చేసిందని.. కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సెక్యులర్ ఓటు బ్యాంకును తొలగించే కుట్ర జరుగుతోంది. పార్టీ సంస్థాగత నిర్మాణం, సర్‌పై సమాలోచన కోసమే సమావేశం ఏర్పాటు చేశాం. సంఘటన సృజన్ అభియాన్‌లో భాగంగా నూతన డీసీసీల ఎంపిక జరిగింది. కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు బీజేపీ యత్నిస్తోంది. బెంగాల్ తర్వాత పంజాబ్, తెలంగాణనే బీజేపీ లక్ష్యం."

**ప్రభుత్వమే మారిపోయిన పరిస్థితి**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్?ఐఆర్ పేరిట సెక్యులర్? ఓట్లను తొలగించే ప్రక్రియ చాలా పకడ్బందీగా చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్? ఆరోపించారు?.బంగాల్?లో సుమారు 93 లక్షల ఓట్లను తొలగించారని తెలిపారు. అయితే అప్పీల్? చేసుకొనేందుకు కేవలం 30 లక్షల మందికి మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. సుమారు 62 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించారని ఆరోపించారు. దీంతో ఆ రాష్ట్రంలో ప్రభుత్వమే మారిపోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు.

**నాయకులకు ప్రత్యేక శిక్షణ**

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో రేవంత్? రెడ్డి నేతృత్వంలోని పార్టీ సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్లను కాపాడుకొనేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు పూర్తి అవగాహన ఉన్న వారిని నియమించినట్లు తెలిపారు. నేతలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు.

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ముహూర్తం ఫిక్స్..

-మొదటిపేజీ తరువాయి

అవుతున్నారు. తొలి విడతలో మొత్తం 4.50 లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిల్లో ఇప్పటికే లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోగా.. వీరికి రూ.6,500 కోట్లు చెల్లించారు. తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేశారు. రెండో విడతలో నియోజకవర్గానికి 2 వేల చొప్పున 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. తొలి విడతలో పూర్తయిన లక్ష ఇళ్లకు జూన్ 1,2వ తేదీల్లో గృహప్రవేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక తొలి విడతలో మంజూరు చేసిన వాటిల్లో మరో 2 లక్షల ఇళ్ల నిర్మాణం కూడా తుది దశకు చేరుకున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. జూన్ 1వ తేదీన కొరాటి గ్రామంలో 28 మంది కొలాం ఆదివాసీలు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న ఇళ్లకు రేవంత్ గృహప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర మంత్రులు పాల్గొననున్నారు.

**ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షలు**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. విడతల వారీగా వీటిని నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తోంది. ఇంటి నిర్మాణం పూర్తయ్యే కొద్ది దశలవారీగా వీటిని అందిస్తోంది. అయితే 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్య ఇల్లు నిర్మించుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్న తర్వాత అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనంతరమే నిజమైన లబ్ధిదారులకు ఇళ్లను కేటాయిస్తున్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇళ్లను మంజూరు చేస్తున్నారు. ఇక జీపీఎస్, ఏఐ టెక్నాలజీతో ఉపయోగించుకుంటూ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ కూడా ప్రవేశపెట్టారు. ఫిర్యాదులపై 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటున్నారు. అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నారు..

## మంత్రివర్గ ప్రక్షాళన దిశగా కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

ఆది శ్రీనివాస్‌కు కేబినెట్ లో చోటు కల్పించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. మరోవైపు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. పని తీరు సరిగా లేని పలువురి మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని.. హై కమాండ్ అంతర్గతంగా నివేదికలు తెప్పించుకుంటుందని టాక్. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ల పూర్తి కావడంతో కేబినెట్‌లో కొత్త వారికి అవకాశం కల్పించే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది.

## 'కూటమి ప్రభుత్వం మహిళల్ని ఓటు బ్యాంకుగా కాదు

-మొదటిపేజీ తరువాయి



మహిళల్ని ఓటు బ్యాంకుగా కాకుండా విజన్ 2047 లక్ష్య సాధన శక్తిగా చూస్తోంది. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయింపు ప్రకటన రాష్ట్రాభివృద్ధికి బ్లూ ప్రింట్ లాంటిది. ప్రతి తెలుగుదేశం కార్యకర్త ఎంతో సెంటిమెంటుగా భావించే మహానాడు వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ చేసిన ప్రకటన సామాజిక విప్లవానికి నాందిగా భావించవచ్చు. బిల్లుతో సంబంధం లేకుండా మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలుగుదేశం ఓ ముందడుగు వేసింది" -వంగలపూడి అనిత, హోంశాఖ మంత్రి రాష్ట్ర పురోగతిలో ఇదో ముందడుగన్న ఎమ్మెల్యే శ్రావణి: మహానాడు వేదిక ద్వారా 33 శాతం మహిళా బిల్లు రిజర్వేషన్ తీర్మానించినందుకు అనంతపురం జిల్లా మహిళల తరఫున సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్?లకుసింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో టీడీపీ మహిళా నాయకురాళ్లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ టీడీపీ స్థాపించినప్పటి నుంచి మహిళా లోకానికి పెద్ద పీట వేస్తోందనటానికి మరో నిదర్శనం అన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు ఆస్తిలో సగభాగం మహిళలకు కేటాయించేలా తీర్మానం చేశారని గుర్తు చేశారు. ఇవాళ రాష్ట్ర అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఉండాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్? 33 శాతం రిజర్వేషన్ బిల్లును తీర్మానించడం హర్షించదగ్గ విషయమన్నారు.

ఇంధన పొదుపులో భాగంగా పర్యావరణ విధానంలో డిజిటలైజేషన్ అభివృద్ధి కోసం మహానాడు నిర్వహించటం ఎంతో గర్వించదగ్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి కొనియాడారు. దేశంలోనే రాష్ట్ర పురోగతి, అనేక అభివృద్ధి అంశాలపై ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఎమ్మెల్యే శ్రావణి పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రశ్నించినందుకు మహిళలని చూడకుండా అనేక విధాలుగా అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు ఎన్నో చూసామన్నారు. ఈనాడు మహిళల అభివృద్ధి కోసం ఈ రిజర్వేషన్ కల్పించటాన్ని అనంతపురం జిల్లా మహిళల తరఫున స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి నారా లోకేశ్?కు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలుపుతున్నామన్నారు.

**టీడీపీ హయాంలోనే గుర్తింపు**

తెలుగుదేశం మహానాడులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కింద రాజకీయ పదవులు కేటాయిస్తామని చేసిన తీర్మానం పట్ల అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో తెలుగు మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రం వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రెడ్డి అనంత కుమారి తదితరులు సమావేశమై ఈ సందర్భంగా అందరికీ మిఠాయిలను పంచారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని మహిళాసమాజమంతా నినాదాలు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే గుర్తింపు వచ్చిందని మహిళలంతా సంతోషం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## అమెరికాకు భారత్ స్వీట్ వార్నింగ్

అమెరికా ముందు వంగిపోయాడు. అమెరికా ముందు లొంగిపోయాడు. అమెరికా చెబితే భయపడిపోయాడు.. ఇదిగో ఇలా సాగిపోతుంటాయి నరేంద్ర మోడీ గురించి రాహుల్ గాంధీ చేసే విమర్శలు. కానీ రాహుల్ గాంధీ.. మిగతా ప్రతిపక్ష పార్టీల నాయకులు తెలుసుకోవాల్సింది ఒకటుంది. ఈ దేశానికి ప్రధానమంత్రి అయిన తర్వాత నరేంద్ర మోడీ విదేశాంగ విధానంలో సరికొత్త మార్పులు తీసుకొచ్చారు. భారత్ అంటే చాలు తల ఎగిరిసే దేశాలను సైతం కాళ్ళ కిందికి తెచ్చుకున్నారు. అందువల్లే అది నచ్చని రాహుల్ గాంధీ.. ఇంకా మిగతా నాయకులు నరేంద్ర మోడీ మీద విమర్శలు చేస్తుంటారుఅమెరికా విదేశాంగ శాఖ మంత్రి రూబీయో ఇండియాకు వచ్చారు. ఇక్కడ రెండు రోజులపాటు ఉన్నారు. రకరకాల సమావేశాలలో పాల్గొన్నారు. కనీసం ఆయనకు ఇండియన్ గవర్నమెంట్ మామూలు వెల్కమ్ కూడా చెప్పలేదు. సిఐ స్థాయి పోలీసు అధికారులతో ఆయనకు వెల్కమ్ చెప్పించింది. ప్రధానమంత్రి వెళ్లలేదు. విదేశాంగ శాఖ మంత్రి కూడా వెళ్లలేదు. ఆ శాఖలో పనిచేసే అధికారులు కూడా వెళ్లలేదు. కేవలం అమెరికా దౌత్య విభాగంలో పనిచేసే వారు మాత్రమే వెళ్లారు. రూబియోకు స్వాగతం పలికారు. భారతదేశం నుంచి వచ్చిన ఈ నిరసనను అమెరికా అంచనా వేయలేదు. రూబియో అయితే అలానే షాక్ లో ఉండిపోయాడు.. పైగా రూబియో కు ఇండియన్ ఫారిన్ మినిస్టర్ జై శంకర్ కూడా గట్టిగా కౌంటర్ ఇచ్చాడు.. వెనిజులా నుంచి మొదలు పెడితే రష్యా వరకు ప్రపంచంలో ఎక్కడ తక్కువ ధరలో చమురు లభిస్తే అక్కడ కొంటాం. ప్రతి దేశంతో బలమైన దౌత్య సంబంధాలను కొనసాగిస్తాం. మా మీద పెత్తనం సాగిస్తే అంత గట్టిగా బదులు చెబుతామని" జై శంకర్ చెప్పడంతో రూబియో కు చెమటలు పట్టాయి. చివరికి మన దేశాన్ని వీడి అమెరికాకు వెళ్తున్న సమయంలో కూడా ఆయనకు ఘనమైన వీడ్కోలు లభించలేదు. వీడ్కోలు సమయంలో కూడా సిఐ స్థాయి అధికారితోనే భారత్ సెండాఫ్ ఇచ్చింది. కనీసం మన దేశంలో ఉన్నప్పుడు కూడా చెప్పుకునే స్థాయిలో గౌరవ మర్యాదలు ఇవ్వలేదు భారత్. ఇటీవల కాలంలో ట్రంప్ భారత్ మీద రకరకాల వ్యాఖ్యలు చేశాడు. అందువల్లే భారత్ ఇలా రివెంజ్ తీర్చుకుంది. సింపుల్గా చెప్పాలంటే.. ఇప్పుడు అమెరికా పాకిస్తాన్ కు వంత పాడుతోంది. అమెరికా చరిత్రలో పాకిస్తాన్ ఫేవర్ గా ఉన్న ట్రంప్ లాంటి అధ్యక్షుడిని ఇంతవరకు ప్రపంచం చూడలేదు. ఆ మధ్య మునీర్ పాకిస్తాన్ వెళ్ళాడు. ఏవో రంగురాళ్ల బాక్సులు ఇచ్చాడు. దానికి ట్రంప్ ఆనందం వ్యక్తం చేశాడు. ఇంకేముంది పాకిస్తాన్లో పెట్టుబడులు పెడతాం.. భారీగా తవ్వకాలు జరుపుతాం అని ప్రకటనలు చేశాడు. కానీ ఇంతవరకు ఊదు కాలింది లేదు. పీరి లేచింది లేదు.ఇదే అమెరికా ఇప్పుడు భారత్ మీద రకరకాలుగా మాట్లాడుతోంది. అమెరికాలో భారత్ నుంచి వచ్చిన వారు అక్రమంగా ఉంటున్నారని.. అమెరికా దేశస్థులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని.. చీప్ లేబర్గా పనిచేస్తున్నారని.. ఇలా రకరకాల విమర్శలు చేస్తున్నారు . ఆమధ్య అమెరికాలో ఒక రాష్ట్రానికి సంబంధించిన సేనేటర్ ఏకంగా చిలుకూరు బాలాజీ ఆలయం గురించి లేకి వ్యాఖ్యలు చేశాడు. అమెరికా వీసాల కోసం గుడికి వెళ్లి రకరకాల పనులు చేస్తారని.. చివరికి బ్లాక్ మ్యాజిక్ కూడా చేపడతారని మండిపడ్డాడు. దీనిపై మన దేశ వ్యాప్తంగా సోషల్ మీడియాలో విపరీతమైన విమర్శలు వచ్చాయి. ఇది కేవలం ఎగ్జాంపుల్ మాత్రమే.అప్పట్లో ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడు అయినప్పుడు.. అమెరికాలో స్థిరపడిన భారతీయుల ఓట్ల కోసం ట్రంప్ ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేయాలో అన్ని రకాలుగా చేశాడు. నరేంద్ర మోడీని అమెరికాకు పిలిపించుకొని హౌడీ మోడీ అనే ప్రోగ్రాం నిర్వహించాడు. దానికంటే ముందు ఇంకా రకరకాల కార్యక్రమాలు జరిపాడు. అటువంటి ట్రంప్ ఇప్పుడు భారత్ అంటేనే మండిపడుతున్నాడు. మధ్యమధ్యలో రంగస్థల నాటక కళాకారుడిగా మోడీ అంటే ఇష్టం.. మోడీ నాకు దగ్గర స్నేహితుడు.. భారత్ అంటే ప్రేమ అంటూ కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నాడు. కానీ వాస్తవంలో మాత్రం వేరే ఉంది.అమెరికాలో స్థిరపడిన భారతీయుల మీద ట్రంప్ ప్రభుత్వం మొదటి నుంచి కూడా ఒక రకమైన నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంది. ఇక రెండోసారి ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత అది మరింత పెరిగింది. ఇటీవల రూబియో ఇండియాకు వచ్చి విలేకరుల సమావేశంలో మాట్లాడింది. ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు తమకు అమెరికానే ఫస్ట్ ఛాయిస్ అంటూ వ్యాఖ్యానించింది. అక్కడే మన విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కూడా ఉన్నారు. ఆయన సమయం రాగానే.. సాలిడ్ కౌంటర్ ఇచ్చాడు. మీకు అమెరికా ఫస్ట్ అయితే.. మాకు ఇండియా ఫస్ట్ అంటూ ఓపెన్ గానే కామెంట్ చేశాడు. దీనికి రూబియో ఒకసారిగా షాక్ అయ్యారు. జై శంకర్ నుంచి ఇటువంటి కౌంటర్ వస్తుందని ఊహించలేదు. వాస్తవానికి జై శంకర్ ఫారిన్ ఎఫైర్స్ మినిస్ట్రీ అయిన తర్వాత ఇండియా రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఫారిన్ పాలసీలు సరికొత్తగా రూపుదిద్దుకుంటున్నాయి. ముఖ్యంగా అమెరికా విషయంలో భారత్ ఏ మాత్రం తగ్గడం లేదు. తాజా పరిణామం కూడా దానిని నిరూపించింది. జై శంకర్ సాలిడ్ కౌంటర్ ఇవ్వడంతో అమెరికాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.ఇటీవల గ్రీన్ కార్డ్ విషయంలో కూడా అమెరికా లేనిపోని షరతులు విధించింది. దీంతో అమెరికా నిపుణులు నెత్తినోరు మొత్తుకుంటున్నారు. గ్రీన్ కార్డుల విషయంలో అమెరికా ఇలాంటి విధానాలకు పాల్పడతాయి వైద్యరంగం నుంచి మొదలు పెడితే టెక్నాలజీ వరకు నిపుణులు మొత్తం స్వదేశాలకు వెళ్ళిపోతే అప్పుడు అమెరికా పరిస్థితి బిచ్చం ఎత్తుకునే స్థాయికి దిగజారుతుంది. అదే గనుక జరిగితే అమెరికా ప్రపంచ ఆర్థిక శక్తి జాబితా నుంచి పక్కకు తప్పుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇప్పటికే చైనా సవాల్ విసురుతోంది. తయారీ రంగంలో సూపర్ శక్తిగా ఎదిగింది. ఇదే విషయాన్ని ఇటీవల ట్రంప్ కూడా ప్రస్తావించారు. ఇప్పుడు ట్రంప్ వ్యవహరిస్తున్న శైలి కూడా ఎలా ఉందంటే బస్మాసుర హస్తం లాగా ఉంది. అతడి ధోరణి ఇలానే కొనసాగితే అమెరికాను ఎవడూ నాశనం చేయాల్సిన అవసరం లేదు.ఇప్పట్లో ట్రంప్ ఇండియా జోలికి రాడు. ఇండియా గురించి మాట్లాడలేదు.. ఇటీవల చైనా టూర్ కు వెళ్ళినప్పుడు కూడా అమెరికా అధినేత ట్రంప్ కు ఈ స్థాయిలో పరాభవం ఎదురు కాలేదు. ఇప్పటికైనా ఇండియా గురించి ట్రంప్ తెలుసుకుంటే మంచిది. అన్నిటికంటే ముఖ్యంగా చెత్త వాగుడు మానేస్తే మరింత మంచిది.

# విడాకుల తర్వాత కూడా వేధింపులు

'ఆరు నెలలు సహవాసం చేస్తే వారు వీరవుతారు' అనేది ఒక సామెత. కానీ, తెలంగాణ, ఆంధ్ర ప్రజలు అది తప్పు అని నిరూపించారు. దాదాపు ఆరు దశాబ్దాలు కలిసి ఉన్నా, వారు వీరవలేదు, వీరు వారవలేదు. తెలంగాణ ప్రజల స్నేహతత్వం, పరాయివారి పట్ల ఆదరం, వ్యత్యాసాలు పట్టించుకోకుండా గౌరవించే సంస్కారం ఆంధ్రావారికి అబ్బలేదు. ఆంధ్రవారి కుటిలత్వం, మోసపుటెత్తులు, ఇసింట రమ్మంటే ఇల్లంతా నాదే అనే తెగింపుతత్వం, వారే అధికులమనే అహంకారం, ఎదుటివారిని అవమానించే కుసంస్కారం తెలంగాణ ప్రజలకు రాలేదు. సుమారు అరవై ఏండ్ల సహవాసం (?) తర్వాత రాష్ట్రాలు విడిపోయి తెలంగాణ రాష్ట్రం, అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడ్డాక పరిస్థితి ఏమిటి? నిజానికి ఆంధ్రప్రదేశ్‌కు ఈ విడిపోవటం మొదటిసారి కాదు. 1953లో మద్రాసు ప్రెసిడెన్సీ నుంచి విడిపోయి ఆంధ్రరాష్ట్రంగా కర్నూలు రాజధానిగా ఏర్పడింది, ఆంధ్రుల సొంతరాష్ట్రం. అయితే అప్పుడు వారు ప్రవర్తించిన తీరు, 2014 తర్వాత ఒక దశాబ్దం తర్వాత వారు ప్రవర్తిస్తున్న తీరు చూస్తే కొన్ని విషయాలు స్పష్టమవుతాయి. అవేమిటో పరిశీలిద్దాం.



మొదటి విషయం, ఆంధ్ర రాజకీయ నాయకులకు వారి ప్రాంతం మీద, ప్రజల మీద ప్రేమాభిమానాలు, ఆదరం, జాలి, కరుణ లాంటి భావాలు అస్సలు లేవు. ఇంత కఠోర సత్యం ఎలా తెలుస్తుంది? వారి రాష్ట్రమేర్పడ్డాక వారి ప్రవర్తన వలన అని చెప్పాలి. 1912 నుంచి ఉద్యమం లాంటిది చేసి, తీరా 41 ఏండ్ల తర్వాత ఏర్పడిన రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధిలోకి తేవాలి? అదేం లేకపోగా కర్నూలును రాజధానిగా మలచకుండా, మూడేండ్లు ఎట్లాగో గడిపి, హైదరాబాద్‌లో పడ్డారు. నిజానికి రాష్ట్రం ఏర్పడినా, రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు, పత్రికాధినేతలు, శాస్త్రజ్ఞులు, కళాకారులు, ఇతర ధనవంతులు, ముఖ్యంగా ఆంధ్ర సినిమా పరిశ్రమ ఏ ఒక్కరూ మద్రాస్ నుంచి తమ రాష్ట్రానికి వచ్చి స్థిరపడలేదు. కనీసం తమవంతుగా ఒక్క విద్యాసంస్థ, దవాఖాన, పరిశ్రమ ఆంధ్రప్రాంతంలో స్థాపించలేదు. తమిళులు తమను హీనంగా చూసినా మద్రాస్‌లో స్థిరపడ్డ వారు అక్కడే ఉండిపోయారు. ఇక రాజకీయ నాయకులకీ తమ ప్రాంత అభివృద్ధి తమ బాధ్యత అనే సోయిలేక, తెలంగాణతో బలవంతంగా తమ రాష్ట్రాన్ని కలిపించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నా, వారు తమ నియోజకవర్గంలో ఒక్క నగరం, కొన్ని పట్టణాలుగా అభివృద్ధి చేయాలని అనుకోలేదు. అన్ని అమరిన హైదరాబాద్‌లో స్థానిక ప్రజల మీద పెత్తనాలు చేశారు. 58 ఏండ్లలో వారి ఆంధ్ర ప్రాంతం అభివృద్ధి చేస్తే అమరావతి కష్టాలుండేవి కావు. చిన్న పనుల కోసం కూలీలు కూడా హైదరాబాద్ వలస వచ్చేవారు కాదు. ఈ విషయం ఆంధ్ర ప్రజలు గమనించాలి.

రెండవ లక్షణం గత దశాబ్దంలో జరిగినదే. అందరికీ తెలుసు. అది దూరవిద్యలాగ దూరపరిపాలన! ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులే కాదు, ఆఖరికి మంత్రులు, ముఖ్యమంత్రి కూడా రోజూ హైదరాబాద్ నుంచి ఆంధ్రకు వెళ్లి మళ్లీ సాయంత్రం ఇక్కడికి చేరుకొనేవారు. ఒక టీచర్, బ్యాంక్ ఉద్యోగి కూడా ఎక్కడికి బదిలీ అయితే, అక్కడికి కుటుంబంతో పాటు వెళ్లిపోతారు. అలాంటిది ఎక్కడ పరిపాలన చేయాలో అక్కడ ఉండకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా, బెల్లు కొట్టగానే ఇంటికి పరుగెత్తే బడి పిల్లల్లాగ హైదరాబాద్ రావటం దేనికి? కట్టుబట్టలతో తమను గెంటేశారని డప్పుకొట్టేవారికి మళ్లీ ఆ ప్రదేశానికి రావటానికి సిగ్గు అనిపించాలి కదా! లేకపోతే గెంటేశారని అబద్ధాలైనా చెప్పటం మానుకోవాలి. ఈ పదేండ్ల ఏడుపు ఇంకా ఆగటం లేదు. తాజాగా మహానాడులో మహాగోడు వినిపించింది.

మాకు మహాపీడ వదిలిందని తెలంగాణ ప్రజలు సంతోషించకుండా, తెలంగాణలో మళ్లీ తెలుగుదేశం పుంజుకోవాలని ఒకడు అంటాడు. తెలంగాణ పదం ఏ డిక్షనరీలో కూడా లేదని ఇంకో అజ్ఞాని అంటాడు. ఈయన అస్సలు చదువుకోకపోతే ఎవరైనా కనీసం ఈ పదకోశాల్లో ఉన్నది చదివి వినిపించాలి.

ఆక్స్‌ఫర్డ్, మిరియమ్-వెబ్‌స్టర్, డిక్షనరీ.కామ్ మొదలైనవి. తెలంగాణలో భాష అచ్చ తెలుగు భాష (ఆంధ్ర భాష పూర్తిగా సంస్కృత పదభూయిష్టమై ఉంటుంది). తెలంగి లేక ప్రాచీన కాలం న ఉంచీ వాడిన తెలుగుంఅంగన అంటే తెలుగు భాష మాట్లాడే ప్రాంతం అని వాడేవారు. దానిని సంస్కృతంలో త్రైలింగ దేశం (కాళేశ్వరం, శ్రైశైలం, ద్రాక్షారామం.. మూడు శివాలయాల మధ్య ఉన్న ప్రాంతం) అని పిలిచారు. కనుక తెలుగు ప్రాంతం తెలంగాణ మాత్రమే. రామాయణ, మహాభారత చరిత్రలలోనూ, ఐతరేయ బ్రాహ్మణికంలోనూ స్పష్టంగా వారి ప్రాంతం, దేశం ఆంధ్రమనీ, వారిది ఆంధ్ర జాతి అనీ, వారి భాష ఆంధ్రమనీ ఉన్నది కానీ, వారికి తెలుగు అన్న పదానికీ ఏమీ సంబంధంలేదు. అది ఒక మోసపూరిత రాజకీయ చర్యగా పార్టీ పేరు మిగిలింది. క్రీస్తు శకం 1418లో బహమనీ రాజుల శాసనాల్లో తెలంగాణ అనే పదం ప్రస్తావన ఉన్నది. తెలుగు, తెలంగాణ లేవని ఆంధ్రదేశం పార్టీ వారు రాజకీయ కారణాల వల్ల కానీ, అజ్ఞానాంధకారంలో ఉండి గానీ మళ్లీ వదరితే వారి పార్టీ పేరు మార్చుకోవలసి వస్తుంది. తెలుగు అనే పదం తెలంగిం అంగన (వాడ, ప్రాంతం, దేశం) అనే పదం నుంచే వచ్చింది. ముందు ఆంధ్రదేశంగా వారి పార్టీ పేరు మార్చుకొని ఈ పదాలన్నీ వారి భాషలోంచి తీసివేయవచ్చు. కనీసం 1417, 1510, 1500, 1318, 1220, 1300, 1570- ఈ కాలం నాటి ఈ ప్రాంత చరిత్ర చదివి మాట్లాడండి. తెలంగాణ పదం దొరుకుతుంది. ఇక నిజంగా ఆశ్చర్యం కలిగించే మూడ విషయం. మనం ఎవరి ఇంటికైనా వెళ్లినప్పుడు వారెవరైనా సరిగ్గా మాట్లాడకపోతేనే మనకు మళ్లీ ఆ ఇంటికి వెళ్లాలని అనిపించదు. అలాంటిది మీరు, మీ సహజీవనం, సాహచర్యం మాకు ఒద్దుమొర్రో అని దాదాపు నాలుగున్నర దశాబ్దాలు నిరసన తెలిపి, ఊరేగింపులు చేసి, ఉద్యమాలు నడిపి, సబ్బండవర్ణాలు తెలంగాణ పాంచజన్యం పూరించారు. ఉద్యమంలో వేలమంది ప్రాణాలు కోల్పోయారు. 2009 నుంచి 2014 వరకు ఆంధ్ర పాలకుల నాటకాలతో వందల మంది తెలంగాణ బిడ్డలు అసువులు బాసారు. అలాంటి తెలంగాణలో అసలు ఉండటానికి ఆంధ్రా నేతలకు కొద్దిగా అయినా ఆత్మగౌరవం దెబ్బతినదా? విడాకులు తీసుకున్న భార్య మీద యాసిడ్ పోసే ఘనులు కూడా ఉంటారు కదా. గతంలో డిపాజిట్లు కోల్పోయి, తుడిచిపెట్టుకోయిన పార్టీని బలోపేతం చేస్తామని ఒకడు వాగుతాడు. మీకు రాష్ట్రాన్ని పాలించుకునే సత్తా లేదని 2014లో పేలిన వాళ్లకు పదేండ్ల పాలన చూసిన తర్వాతైనా సిగ్గురాలేదా? రెండున్నరేండ్లలో రూ.700 కోట్లు పెట్టి కట్టుకున్న తెలంగాణ సచివాలయ భవనం లాంటిది కట్టడం 12 ఏండ్లలో మీకు సాధ్యం కాలేదు. మూడు ఏండ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు కాళేశ్వరం కట్టి లక్షలాది ఎకరాలు సాగు చేస్తున్న తెలంగాణను ఆ పేరుతో పిలిస్తే ఏమి, హైదరాబాద్ రాష్ట్రం అంటే ఏమిటి తేడా? తెలుగూ మీది కాదు, హైదరాబాదూ మీది కాదు.

వెళ్లగొట్టినా మీ ప్రాంతం మీద మమకారం కలగలేదంటే ఇక మీ ప్రాంత ప్రజలే మీ గురించి ఆలోచించుకోవాలి. మీ మోసపూరిత రాజకీయాలను అనుభవించాం.మీ సినిమా పాటల రికార్డింగు డాన్సుల సంస్కృతి పరికించాం. 73 ఏండ్ల నుంచి రాజధాని లేక అల్లాడుతున్న మీ ప్రజానీకాన్ని ఇప్పుడైనా పట్టించుకోండి. 2029 ఎన్నికల్లో తెలంగాణలో పాగా వేయటం కాదు, కనీసం అప్పటికైనా అమరావతిలో మూడు భవనాలు కట్టుకోండి. ఎయిర్‌పోర్టులు రైల్వే స్టేషన్లు, క్వాంటం భవనాలు తర్వాత చూద్దాం. విష్ యూ ఆల్ ద బెస్ట్!

# ప్రశ్నిస్తే నేరమా?

'అక్షరరూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అన్నారు ప్రజాకవి కాళోజీ. ఇప్పుడు సిరా చుక్క కంటే మైకుల బలం ఎక్కువైంది. అంటే ప్రింట్ మీడియాను మించి ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ప్రజలను బాగా కదిలిస్తున్నాయి. అవి మరింత ప్రభావవంతంగా జనంలోకి పోతున్నాయి. ప్రశ్న ప్రగతికి బాటలు వేస్తున్నది..కానీ అదేమిటో ప్రశ్న అంటే పాలకులకు గిట్టదు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నకు తావులేకుండా పోతున్నది. నాడు ప్రశ్నించినందుకు, ప్రశ్నించమని బోధించినందుకు సోక్రటీస్ మహాశయుడికి విషమిచ్చి చంపారు. మత విశ్వాసాలను ప్రశ్నించినందుకు, తప్పు అని నిరూపించినందుకు అనేకమంది శాస్త్రవేత్తలు శిక్ష అనుభవించారు. అది రాచయుగాలనాటి మాట. మరి ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్నదనుకుంటున్న ఈ రోజుల్లోనూ అదే పరిస్థితి నెలకొనటం దుర్మార్గం.



ప్రొఫెసర్ నాగేశ్వర్ పాత్రికేయ వృత్తిలో తలపండిన విశ్లేషకుడు, విమర్శకుడు. గత వారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో జరిగిన సంభాషణ గురించి నాగేశ్వర్ విశ్లేషించారు. దానిపై కూటమి ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిరసన వచ్చినందుకు ఆయన క్షమాపణ చెప్పి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. కానీ నాగేశ్వర్‌ను అరెస్టు చేయటానికి ఇంటి ఆయన ఇంటి వద్దకు ఆంధ్ర పోలీసులు రావటం అవసరం లేదేమో. ఆయన తన వద్దనున్న సమాచారంతో విశ్లేషించారు. అందుకు అరెస్ట్ చేయాలా? జైల్లో వేయాలా? రాజకీయ విశ్లేషణలు ఎప్పుడూ అందరికీ నచ్చవు. క్షమాపణ చెప్పి, వ్యాఖ్యలు ఉపసంహరించుకున్న తర్వాత కూడా అరెస్టుకు హడావుడి చేయటం కక్షసాధింపు ధోరణిగానే కనబడుతున్నది.

కేంద్రం పెంచిన పెట్రో ధరలకు నిరసనగా జగిత్యాల జిల్లాలో ఇటీవల కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేశారు. జగిత్యాల ఆర్టీసీ డిపో డ్రైవర్ అశోక్ బస్సు నడుపుతూ వెళ్తుండగా ధర్నాలో కూర్చున్న తన మిత్రుడితో యథాలాపంగా 'ముందు ధాన్యం, మక్కలు కొనండి.. తర్వాత ధర్నాలు చేయవచ్చు' అని పలికిన మాటలు కాంగ్రెస్ నేతలకు కంటగింపుగా మారాయి. ఆ వీడియో జగిత్యాల డిపో మేనేజర్‌కు వాట్సాప్ ద్వారా చేరటంతో, వెనువెంటనే అశోక్‌ను విధుల నుంచి తప్పించారు. డ్రైవర్ ప్రభుత్వాన్నేమీ ప్రశ్నించలేదు, నిలదీయలేదు. అకాల వర్షాలు పడి ధాన్యం పాడైపోతున్నందున ముందుగా కాంటాలు వేసి ధాన్యం కొనుగోలు చేపట్టాలని సలహా ఇచ్చాడు. అందుకు చాలా పెద్ద మూల్యమే చెల్లించవలసి వచ్చింది. ఆర్టీసీ యాజమాన్యం చాలా చురుకుగా వ్యవహరించింది. ప్రతిపక్షాలు, ప్రజాప్రతినిధులు, యూనియన్ల నుంచి వచ్చిన నిరసనలు, ఒత్తిడికి తలొగ్గిన యాజమాన్యం చివరకు ఆ చర్యను ఉపసంహరించుకున్నది. మంత్రి కల్పించుకొని డ్రైవర్ అశోక్ అద్దె బస్సుల్లో పనిచేస్తున్నాడని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఎందుకు ఇంత రచ్చనా? సలహా స్వీకరించే సహృదయం అధికార పార్టీ నేతలకు లేదా?

అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల కొనుగోళ్ల విషయంలో అవినీతి, అక్రమాలు జరిగాయని, వాటిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరినందుకు బీఆర్ఎస్ నేత మన్నే క్రిశాంక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అంటే అవినీతిని ప్రశ్నించకూడదా? ఎందుకంత భయపడి జైలుకు పంపారు? విచారణకు ఆదేశించవచ్చు కదా! రాష్ట్రంలోని 38,310 మంది అంగన్వాడీ టీచర్లకు 5జీ స్మార్ట్‌ఫోన్లు కొనుక్కోమని కేంద్రమంత్రి రూ.54 కోట్లు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం 4జీ ఫోన్‌లను కొని అంగన్‌వాడీలకు అందజేసింది. ఈ అంశంపై ప్రశ్నించినందుకు చెప్పుతో కొడతానని అనటం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకే చెల్లింది. అంటే ప్రశ్నిస్తే చెప్పుతో సమాధానం చెప్తారా?

ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛలో ప్రథమ స్థానంలో ఉన్న నార్వేను మన ప్రధాని మోదీ గతవారం సందర్శించారు. అక్కడి ప్రముఖ జర్నలిస్టు ఒకరు ప్రశ్నించగా ఆయనేమీ పట్టించుకోకుండా వెళ్లిపోవటం చర్చనీయాంశమైంది. పలు విమర్శలు, వివాదాలకు దారితీసింది. ప్రధాని మోదీ పుష్కరకాలంగా మీడియాకు, మీడియా సమావేశాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. సహజంగానే కొందరు పాలకులకు ప్రశ్నించే వారంటే సహించలేని లక్షణం ఉంటుంది.

మోదీ కూడా ఆ క కోవకు చెందినవారే. ఇక తెలంగాణ రాష్ట్రంలో మీడియా స్వేచ్ఛ గురించి ఎంత తక్కువగా మాట్లాకుంటే అంత మంచిది. విమర్శలను పాలకులు జీర్ణించుకోవటంలేదు. తమ విధానాలను ప్రశ్నించిన, విమర్శించిన సోషల్ మీడియా యూజర్లు, యూట్యూబర్లను అరెస్ట్ చేయిస్తున్నారు. విమర్శలు, విశ్లేషణలు మీడియాలో భాగం. కానీ కేసులు పెట్టటం, అరెస్టు చేయటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టు. నాలుగవ స్తంభం పునాదులు పెకిలించినా, బీటలు వారినా ప్రజాస్వామ్య సౌధం ప్రమాదంలో పడుతుంది. పాలకులు ఈ విషయం గుర్తించాలి.

# తల్లి ఆరోగ్యమే బిడ్డ ఎదుగుదలకు బలమైన పునాది..

**సర్పంచ్ బానోత్ పార్వతి మనోహర్**

**రేఖ్యాతండా అంగన్‌వాడి కేంద్రంలో ఘనంగా తొలి 1000రోజుల కార్యక్రమం..**

**గర్భిణీలు,బాలింతలకు పోషకాహారం,తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన..**

**మరిపెడ,మే29(సూర్యరేఖ)** తల్లి ఆరోగ్యమే బిడ్డ ఎదుగుదలకు బలమైన పునాదని,అప్పుడే వాళ్ళ భవిష్యత్తు బాగుంటుందని సర్పంచ్ బానోత్ పార్వతి మనోహర్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రేఖ్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని రేఖ్యాతండా అంగన్‌వాడి కేంద్రంలో అంగన్ వాడి టీచర్ ఎ.ఉమా ఆధ్వర్యంలో మొదటి 1000రోజుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ పార్వతి మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...గర్భధారణ ప్రారంభం నుండి బిడ్డకు రెండేళ్లు పూర్తయ్యే కాలమే తొలి 1000రోజులని తెలిపారు.తొలి1000 రోజులు పిల్లల శారీరక,మానసిక అభివృద్ధికి అత్యంత కీలకమన్నారు.తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతారని,గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం,సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.తల్లిపాలు బిడ్డకు పూర్తి పోషణను ఇస్తాయని,రోగనిరోధక శక్తిని పెంచుతాయని తెలిపారు.అదేవిధంగా తల్లి పాలు సులభంగా జీర్ణమవుతాయని,బిడ్డకు వ్యాధుల నుండి రక్షించడంతో పాటు తల్లి,బిడ్డ మధ్య అనుబంధం పెంపోందుతుందని పేర్కొన్నారు. అంగన్‌వాడి సిబ్బంది గర్భిణీలు,



బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత,శిశు సంరక్షణ,పరిశుభ్రత, పోషకాహారం, పిల్లల ఎదుగుదలలో తొలి 1000 రోజుల పాత్రపై వివరించారు.చిన్నారులకు అవసరమైన పోషకాహార పదార్థాలు,ఇంట్లోనే తయారు చేయగల ఆరోగ్యకరమైన ఆహారాల గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్యాతండా అంగన్ వాడి టీచర్ జి.కనకమ్మ, గ్రామపెద్దలు,చిన్నారులు,గర్భిణీలు, బాలింతలు,ఆయా గంశి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవాలి..

**కామారెడ్డి,మే29(సూర్యరేఖ)** గౌడ సమాజ అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమని,గౌడ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని జైగౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూడి రామారావుగౌడ్ పిలుపునిచ్చారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థిని విద్యార్థులను సన్మానిస్తూ కామారెడ్డి పట్టణంలోని కర్షక్ బిఈడి కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన"ప్రతిభ పురస్కారాల అవార్డుల కార్యక్రమం"లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ వట్టికూడి రామారావుగౌడ్ మాట్లాడుతూ...నేటి యువత విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకుంటేనే గౌడ సమాజానికి గౌరవం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో ఉన్నత పదవులు సాధించాలని సూచించారు.గౌడ సమాజంలోని ప్రతి కుటుంబం తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలు,మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు గౌడ కుల చరిత్ర,గొప్పతనం, సంస్కృతి,సంప్రదాయాల గురించి విశదీకరించారు. కౌండిన్య మహర్షి మహాత్మ్యం,గౌడ కులదేవతల వైభవం,వీరశూరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన త్యాగాలు,సమాజ సేవలను స్మరించుకు



న్నారు.పాపన్నగౌడ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా విద్యార్థులను ఉన్నత చదువులు చదివిస్తున్న తల్లిదండ్రుల కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షుడు గుండ్రాతి నారాయణ గౌడ్,అధికార ప్రతినిధి,తదితరులు పాల్గొన్నారు.

## 25 అడుగుల ఎత్తు గల దివ్య కారుణ్య ఏసుక్రీస్తు విగ్రహ ఆవిష్కరణ చేసిన

**ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్**



**ఖమ్మం,మే29(సూర్యరేఖ)** కల్లూరు,పట్టణంలోని చిన్న తెరేసమ్మ దేవాలయం (లిటిల్ ఫ్లవర్ చర్చ్)విచారణ గురువులు ఫాదర్ సురేష్ జోషి ఆధ్వర్యంలో 25అడుగుల ఎత్తు గల దివ్యకారుణ్య ఏసుక్రీస్తు స్వరూపాన్ని ఫాదర్ సురేష్ జోషి పనులను ప్రారంభించగా శుక్రవారం ఖమ్మం పీఠాధిపతులు తగిలి ప్రకాష్ చేతులు మీదుగా అట్టి ఏసుక్రీస్తు విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ఆయన ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చర్చి ఆవరణలో 25అడుగుల ఎత్తు గల దేవుని స్వరూపంతో పాటు క్రీస్తు శ్రమల పాటులను స్మరించుకుంటూ 14స్థలాలు నిర్మాణం, 12మందిని ఏసు శిష్యుల విగ్రహాలను నిర్మించినట్లు బిషప్ సగిలి ప్రకాష్ తెలిపారు.అనంతరం మందిరంలో ప్రత్యేక దివ్యబలి పూజతో పాటు సుమారుగా 5000మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.అంతే కాకుండా యేసు క్రీస్తు విగ్రహానికి ముందుకు వచ్చిన దాతలు డాక్టర్ దాసరి మాధవి వారి తల్లీ దండ్రులు,ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ ఉబ్బన ప్రభాకర్ రావు జ్యోతి వారి కుమార్తెలు,వీరితో పాటుగా గజమాల దాతలు పాటిబండ్ల మరియన్న స్వరూప,నరేష్ మణి,వారి తల్లిదండ్రులు(ప్రముఖ చాపల చెరువుల వ్యాపారులు) వీరితో పాటుగా ఈ మందిర నిర్మాణ కార్యక్రమానికి సహాయపడిన ప్రతి ఒక్కరిని బిషప్ సగిలి ప్రకాష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో విచారణ సహాయక గురువులు ఫాదర్ విజయ్, ఆనంద్ లతోపాటు వివిధ విచారణలకు చెందిన 25 మంది గురువులు,కన్య స్త్రీలు,5000 మంది క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొన్నారు.

## వేద ఆశీర్వచనంతో జల్లిమోహన్-మంజుల దంపతులను ఘనంగా సత్కరించిన

**హరిహర క్షేత్రం కమిటీ ప్రతినిధులు**

**ఆలయ పునర్నిర్మాణానికి రూ.21లక్ష విరాళం ప్రకటించిన జల్లిమోహన్-మంజుల దంపతులు**





**ఉప్పల్,మే29(సూర్యరేఖ)** శ్రీచిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయం(హరి హర క్షేత్రం) పునర్నిర్మాణంలో భాగంగా చిల్కానగర్ వాస్తవ్యులు గ్రామ పెద్దలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లిమోహన్-మంజుల దంపతులు భారీ విరాళం రూ21లక్ష విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో శుభ సందర్భంగా శివాలయం కమిటీ ఆధ్వర్యంలో జల్లిమోహన్-మంజుల దంపతులకు వేద ఆశీర్వచనం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...చిలకనగర్ కు జల్లిమోహన్ చేస్తున్నటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.అనంతరం జల్లిమోహన్ మాట్లాడు తూ... గుడి నిర్మాణంలో తన వంతు బాధ్యతగా అన్ని విషయాల్లో ముందు ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ,ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్, కమిటీ సభ్యులు,దేవసాని బాలచందర్,గోనే అంజయ్య,పతంగి అమృత రావు,పాల్వంచ విటల్, కొంపల్లి రవీందర్ ముదిరాజ్,గుడి మధుసూదన్ రెడ్డి, సంఘీ స్వామియాదవ్, బలరాం,గూడా శ్రీశైలం,బోడా విద్యాసాగర్,వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కె.లక్ష్మణ్ రాజకీయ ప్రస్థానం మరింత ఉన్నత శిఖరాలకు చేరాలి..



**నాంపల్లి,హైదరాబాద్,మే29(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ రాజ్యసభ హౌస్ కమిటీ చైర్మన్‌గా నియమితులై,అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.సందర్భంగా బీజేపీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి ప్రభుపూజారి,లు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి,పూలమాల వేసి శుభాభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాజ్యసభ సభ్యుల వసతి,ఇతరత్రా సౌకర్యాలను పర్యవేక్షించే అత్యంత కీలకమైన హౌస్ కమిటీ చైర్మన్‌గా మీరు బాధ్యతలు చేపట్టడం గర్వకారణం.మీ సమర్థవంతమైన నాయకత్వంలో ఈ బాధ్యతలు దిగ్విజయంగా పూర్తి కావాలని,మీ రాజకీయ ప్రస్థానం మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రత్యేక అభినందనల తెలిపారు.

## పాముల బెడదకు చెక్..

**కృష్ణారెడ్డినగర్ సమస్యపై స్పందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**






**ఉప్పల్,మే29(సూర్యరేఖ)**చర్లపల్లి డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డినగర్ కాలనీలోని ఎన్ఎఫ్‌సీ గ్రౌండ్‌కు ఆనుకుని ఉన్న కంపౌండ్ వాల్ పక్కన అధికంగా పెరిగిన చెట్ల కారణంగా పాముల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎన్ఎఫ్‌సీ శాఖ అధికారులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి సమస్యను వివరించగా, వారు సానుకూలంగా స్పందించి కంపౌండ్ వాల్‌కు ఆనుకుని ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,కాలనీ ప్రెసిడెంట్ వెంకటేష్ నాయక్,వైస్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్,ట్రెజరర్ శంకర్ నాయక్,అఖిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీపేట మండలంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

**జిల్లా కలెక్టర్**



**కామారెడ్డి,మే29(సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం బీబీపేట మండలంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యం నాణ్యత, తూకం విధానం,హమాలీ సౌకర్యాలు,రవాణా ఏర్పాట్లపై ఆరా తీశారు.అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, అవసరమైన రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.కేంద్రంలో ధాన్యం నిల్వ విధానం,ఆన్‌లైన్ నమోదు,టోకెన్ వ్యవస్థ,చెల్లింపుల వివరాలను పరిశీలించిన కలెక్టర్,ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు తీసుకొచ్చిన ప్రతి ధాన్యపు గింజకు సరైన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు,డిఎం శ్రీకాంత్ డీసీఓ రామ్ మోహన్, సంబంధిత అధికారులు,కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి విడత లబ్ధిదారులు ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలి..

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ (ఇన్‌చార్జ్),జెడ్పీ సీఈవో డి.పురుషోత్తం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన..





**మరిపెడ,మే29(సూర్యరేఖ)** తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్(ఇన్‌చార్జ్)మరియు జెడ్పీ సీఈవో డి.పురుషోత్తం సూచించారు. గురువారం మరిపెడ మండలంలోని ఆనెపురం,ఎల్లంపేట గ్రామపంచాయతీలు, మరిపెడ మున్సిపాలిటీ 15వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా స్లాబ్ స్థాయికి చేరిన ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఇప్పటికే మంజూరు పొందిన లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా వెంటనే ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు గోపి,ఉషాకీర్తి,పంచాయతీ కార్యదర్శులు గుగులోత్ రామోజీ,మంజుల,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనలతో జాగ్రత్త..

సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేసిన కారేపల్లి సీఐ నునావత్ సాగర్




**కారేపల్లి,మే29(సూర్యరేఖ)** సోషల్ మీడియాలో పెరుగుతున్న నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి సీఐ నునావత్ సాగర్ సూచించారు.ఇటీవల భారీ డిస్కౌంట్లు, బ్రాండెడ్ వస్తువులను అతి తక్కువ ధరలకు అందిస్తున్నట్లు ప్రకటనలు ఇస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు.ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్,టెలిగ్రామ్ వంటి వేదికలలో కనిపించే స్పాన్సర్డ్ ప్రకటనలను నమ్మి ముందస్తు చెల్లింపులు చేయవద్దని హెచ్చరించారు.కొనుగోలు చేసే ముందు వెబ్‌సైట్ విశ్వసనీయత, వినియోగదారుల సమీక్షలు,సంస్థ వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.ఓటీపీలు,బ్యాంక్ ఖాతా వివరాలు,వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని పేర్కొన్నారు.అనుమానాస్పద లావాదేవీలు లేదా మోసాలకు గురైన వెంటనే 1930సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని,సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రజల అప్రమత్తతే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలదని,ఆకర్షణీయమైన ఆఫర్ల మాయలో పడకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కారేపల్లి సీఐ నునావత్ సాగర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రొఫెసర్ నాగేశ్వరరావుకు వ్యతిరేకంగా జనసేన నిరసన..



**మందమర్రి,మే29(సూర్యరేఖ)** రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ వేదికగా ప్రొఫెసర్ నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన సొంత మండలమైన మంచిర్యాల జిల్లా మందమర్రి కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.జనసేన పార్టీ అడ్ హాక్ కమిటీ సభ్యులు మాయ రమేష్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవులసాగర్ నాయకత్వంలో శుక్రవారం నిర్వహించిన ఈనిరసన కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ మంతెన సంపత్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... మేధావిగా,ప్రొఫెసర్‌గా సమాజానికి దిశానిర్దేశం చేయాల్సిన నాగేశ్వరరావు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ల పేరుతో పక్షపాత ధోరణిని ప్రదర్శించడం సరికాదన్నారు.ఆయన సొంత గడ్డ అయిన మందమర్రి నుంచే ఈ నిరసన ద్వారా గట్టి హెచ్చరిక పంపుతున్నామని పేర్కొన్నారు.ప్రొఫెసర్ నాగేశ్వరరావు అనుసరిస్తున్న వైఖరిని,ఆయన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని తీవ్రంగా ఖండిస్తూ తన తీరును మార్చుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల సుధాకర్,ఓడ్నాల హరీష్,ఎర్రోజుల సదానందం, మేకల పవన్ కళ్యాణ్,ముక్తా అవినాష్ ఐటి కోఆర్డినేటర్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు..సేద తీరుతున్న చిన్నారులు..



**నిజాంపేట,మే29(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా భానుడి భగభగలకు తట్టుకోలేక గ్రామాలలోని చిన్నారులు ఇళ్ల వద్ద ఉన్న నీటి తొట్టెల్లోనే ఈత కొడుతూ సేద తీరుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఎండలు ముదిరిపోవడంతో పట్టణాల్లో గంటకు వంద రూపాయలు వసూలు చేస్తున్నా లెక్కచేయకుండా జనాలు స్విమ్మింగ్ పూల్స్ వైపు మొగ్గు చూపుతున్నారు.చిన్నారులు సైతం నీటి తొట్టెలను స్విమ్మింగ్ పూల్స్‌గా మార్చుకుని ఎండ తాకిడి నుంచి ఉపశమనం పొందుతూ వారి ఆనందంగా చిందులు వేస్తున్నారు.ఈ రోజులలో చిన్న పిల్లలకు ఈత కొట్టడంపై మెలుకువలు నేర్చుకుంటేనే బాగుంటుందని అలాగే మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని పలువురు వారి అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు..

తాహసిల్దార్ శ్రీనివాస్..





**నిజాంపేట,మే29(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం రెవెన్యూ,పోలీస్, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా శుక్రవారం ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్,ఎస్ఐ రాజేష్,లు మాట్లాడుతూ...మెదక్ జిల్లా కలెక్టర్,ఆర్డిఓ, ఆదేశాల మేరకు రెవిన్యూ, పోలీస్,వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీగా ఏర్పడి ఫర్టిలైజర్,విత్తనాలు,పురుగుల మందుల దుకాణాలలో రిజిస్టర్ లను పరిశీలించి విత్తనాలను తనిఖీ చేశామన్నారు.ఈ వర్షాకాలం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని. నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే పోలీస్ శాఖ లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.డీలరు రోజువారీగా క్రయవిక్రయాలను పొందుపరచాలని. స్టాక్ బోర్డు కనిపించేలా ప్రదర్శించాలన్నారు.అధిక ధరలు అమ్మిన యెడల చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఆర్ఐ ప్రీతి,ఏఈఓ రమ్య,కానిస్టేబుల్ విజయ్, రమేష్,ఫర్టిలైజర్ దుకాణ దారులు రైతులు పాల్గొన్నారు.

## తొలి 1000 రోజులు బిడ్డ భవిష్యత్తుకు బలమైన పునాది..

గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు పోషకాహారం తీసుకోవాలి..

మరిపెడ ఏసీడీపీఓ తేజ కల్యాణి

తొలి వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం..



**మరిపెడ,మే29(సూర్యరేఖ)** తొలి 1000 రోజులు బిడ్డ భవిష్యత్తుకు బలమైన పునాదని,గర్భిణీలు పోషకాహారం తీసుకోవడంతో పాటు ప్రతీ నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ ఇవ్వొచ్చని ఏసీడీపీఓ తేజ కల్యాణి తెలిపారు.శుక్రవారం మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తొలి 1000రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గర్భధారణ ప్రారంభమైన రోజు నుండి చిన్నారి రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉన్న తొలి 1000 రోజులు శారీరక ,మానసిక,మెదడు ఎదుగుదలకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవడం,సమయానికి వైద్య పరీక్షలు చేయించుకో వడం,రక్తహీనత నివారణకు ఐరన్ మాత్రలు వినియోగించడం చాలా అవసరమని వివరించారు.పుట్టిన వెంటనే తల్లిపాలను ప్రారంభించడం,ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం ద్వారా చిన్నారులకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.అలాగే ఆరు నెలల తరువాత పౌష్టికాహారాన్ని సరైన విధంగా అందించడం,పిల్లల ఎదుగుదలను అంగన్‌వాడీ కేంద్రాలలో క్రమం తప్పకుండా పరిశీలించడం అవసరమని చెప్పారు.తొలి 1000రో జులలో సరైన పోషకాహారం అందకపోతే పిల్లల శారీరక ఎదుగుదలతో పాటు చదువు,జ్ఞాపకశక్తి మరియు భవిష్యత్ ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది,గర్భిణీలు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## బాల్కసుమన్ ను వెంటనే అరెస్టు చేయాలి..

కల్లూరు కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం,మే29(సూర్యరేఖ)** ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేసిన బా.రా.స పార్టీ నాయకులు బాల్క సుమన్ ను తక్షణమే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్,నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,తక్కెలపాటి దుర్గాప్రసాద్,కాటేపల్లి కిరణ్, మట్ట రామకృష్ణగౌడ్, భాగం ప్రభాకర్,లు డిమాండ్ చేశారు.తాజాగా జరిగిన ఆ పార్టీ నాయకుల సమావేశంలో సుమన్ ఈ వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై కాంగ్రెస్ నాయకులు ఘాటుగా స్పందించారు.స్థానిక ఠాణలో ఎస్.ఐ డి.హరితకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.. ఏఎంసి చైర్మన్ భాగం నీరజచౌదరి,మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,సంతాన వేణుగోపాలస్వామి,గుడి చైర్మన్ దారా రంగా, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు...

## నేడు ఎల్లారెడ్డి నియోజకవర్గ బారాసపార్టీ కార్యకర్తల సమావేశం..




**గాంధారి,మే29(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి నాయకులు రోడ్ల గంగాధర్ తెలిపారు.శనివారం ఉదయం 10:30 గంటలకు ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశం ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు.బారాస కార్యకర్తలు,అనుబంధ సంస్థ నాయకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని భారత రాష్ట్ర సమితి నాయకులు రోడ్ల గంగాధర్ తెలిపారు.

## మండల సమైక్య ఋణమేళా కార్యక్రమం..



**నిజాంపేట,మే29(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల సమైక్య ఆధ్వర్యంలో ఋణమేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి,ఏపిఎం అశోక్,లు హాజరై ఈ ఋణమేళా కార్యక్రమంలో 7మహిళా గ్రూపులకు సంబంధించి రూ 75లక్షల రుణాల చెక్కులను వారి చేతులమీదుగా అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం పాటుపడుతుందని ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు శ్వేత,నీలం రాజు,సీసీలు అమృత, వెంకట్రాజ్యం, రవీందర్, ఆపరేటర్ స్వామి,ఓబిలు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన జడ్ చెరువు తండా రోడ్డు..



**నిజాంపేట,మే29(సూర్యరేఖ)** మండల పరిధిలోని జడ్ చెరువు తండా-బచ్చురాజుపల్లి ప్రధాన రహదారి అధ్వానంగా మారింది.పదేళ్ల క్రితం వేసిన ఈ డాంబర్ రోడ్డుకు ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో కల్వర్టుల వద్ద రోడ్డు పూర్తిగా కుంగిపోయింది. కల్వర్టులు కృంగిపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు,ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు బాగోలేక గుంతలు గుంతలు కావడంతో గత నెల రోజుల క్రితం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మరణించిన సంఘటన కూడా చోటుచేసుకుంది.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

# సర్పంచ్ గుమ్మడి సందీప్ నేతృత్వంలో మాస్ లైన్ రాస్తారోకో..

పెరిగిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన..

**కారేపల్లి,మే29(సూర్యరేఖ)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కారేపల్లి మండలంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.టేకులగూడెం సర్పంచ్,మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ నాయకత్వంలో ఇల్లందు--ఖమ్మం ప్రధాన రహదారిలోని ఓసీ వద్ద రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ.ఝాన్సీ,డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు గుగులోత్ తేజనాయక్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా పెట్రోల్,డీజిల్,గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువులు,బస్ ఛార్జీలు,రైల్వే ఛార్జీలు,మందులు, ఎరువులు,పురుగుమందుల ధరలను విపరీతంగా పెంచి పేద,మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతోందని మండిపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకే పనిచేస్తోందని ఆరోపించారు.దేశ ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పక్కదారి పట్టించేందుకు మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని




విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వి రాకేష్,ధరావత్ సక్రు, అంబటి వెంకటేశ్వర్లు, బానోత్ మోహన్,గుమ్మడి ఎర్రయ్య,దోమల సీత,గుమ్మడి ముత్తయ్య,గుమ్మడి కిరణ్, కొడెం రమణ,చింత కవిత,తాటి సుమిత్ర, గుగ్గల రాంబాయి,గుమ్మడి గోపాల్,జోగు నాగేశ్వరావు,గుమ్మడి రవి,తదితరులు పాల్గొన్నారు.

# పొలంపల్లిలో రాజ్యసభ నిధులతో సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం..

సర్పంచ్ హేమలత బాలాజీ చేతుల మీదుగా ప్రారంభం..

**కారేపల్లి,మే29(సూర్యరేఖ)**పొలంపల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటున్నాయి.గౌరవ రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి రాజ్యసభ నిధులతో గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. గ్రామంలో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించడం లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు.సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు,యువకులు పెద్ద సంఖ్యలో హాజరై అభివృద్ధి పనులకు తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత బాలాజీ మాట్లాడుతూ... గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి తమ పాలకవర్గం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ప్రజల సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామ ప్రజలకు



రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ సర్వాన్, పాలకవర్గ సభ్యులు సంజీవ్ కుమార్,శివరామ్, రమేష్,మాజీ సర్పంచులు దారావత్ భద్రునాయక్, అలెం వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గుగులోత్ నవీన్,పార్టీ కార్యకర్తలు భూక్యా భద్రు,వినాయక్, ప్రభాకర్,మునీరం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు గుగులోత్ కళ్యాణ్,జగ్యా,కూన,మూతి కోటయ్య,తాటి పాపారావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డోమ్నిక్స్ స్కూల్ పూర్వవిద్యార్థుల వినూత్న నిర్ణయం..

రక్తదానం,అవయవ దానానికి ముందుకు వచ్చిన పూర్వవిద్యార్థులు

**మందమర్రి,మే29(సూర్యరేఖ)** ఒకప్పుడు ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న స్నేహితులు 20సంవత్సరాల తరువాత మళ్లీ కలుసుకుని ఆనందోత్సాహాలతో గడిపారు. మందమర్రి పాతబస్టాండ్ ప్రాంతంలోని డోమ్నిక్స్ స్కూల్‌లో 2005-06 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉపాధ్యాయులతో ఆప్యాయంగా ముచ్చటించారు.తమకు విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు నేర్పి జీవితంలో ముందుకు నడిపించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ రామ్ వేణు, ఉపాధ్యాయులు విజయ్ కుమార్,సి.బాబ్జి,అంజద్, రాజేందర్, హకీమ్‌లకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సి.బాబ్జి చేసిన సూచనతో పూర్వ విద్యార్థులు సామాజిక బాధ్యతను చాటుతూ రక్తదానం,నేత్రదానం, అవయవదానం, శరీరదానానికి సిద్ధమని ప్రకటించారు.తమ మరణానంతరం శరీర అవయవాలు ఇతరులకు ఉపయోగపడేలా దానం చేయాలని నిర్ణయించుకున్నారు.విద్యార్థులు తీసుకున్న ఈ నిర్ణయం పలువురిని ఆకట్టుకుంది. పూర్వ



విద్యార్థులు మాట్లాడుతూ...విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు.అలాగే పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొనగా ఆటాపాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు సందడి చేశాయి.

## ఆర్కెపి గని విస్తరణకు పరిహార అటవీ పెంపకంపై స్థల పరిశీలన..

**మందమర్రి,మే29(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఉపరితల గని విస్తరణలో భాగంగా అవసరమయ్యే అటవీ భూమికి బదులుగా చేపట్టనున్న పరిహార అటవీ పెంపకానికి అనువైన భూమిని గుర్తించేందుకు అటవీ శాఖ,సింగరేణి అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన చేపట్టారు.జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,ఐఎఫ్ఎస్ నేతృత్వంలో జరిగిన ఈ పరిశీలనలో శ్రీరాంపూర్ ఏరియాలోని సింగపూర్ గ్రామ పరిధిలో సింగరేణి సంస్థ డంప్ యార్డ్ కోసం సేకరించిన భూమిని పరిశీలించారు.ఈ భూమిని పరిహార అటవీ పెంపకానికి ప్రతిపాదించగా,అక్కడి భౌగోళిక పరిస్థితులు,భూమి స్వభావం,నీటి వనరులు,మట్టి నాణ్యత,రవాణా సౌకర్యాలు తదితర అంశాలను అధికారులు సమగ్రంగా అంచనా వేశారు.మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణతో పాటు వివిధ విభాగాల అధికారులు స్థల పరిస్థితులను అటవీ శాఖ బృందానికి వివరించారు.అనంతరం అటవీ శాఖ అధికారులు భూమి అనుకూలతపై తమ సాంకేతిక సూచనలు తెలియజేశారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే గనుల విస్తరణ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని సింగరేణి అధికారులు తెలిపారు.ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జి.ఎల్. ప్రసాద్,డీజీఎం సర్వే దేశాయ్,ఆర్కె ఓసీ మేనేజర్ పంకజ్,ఫారెస్ట్ అధికారి నవీన్,ఎస్టేట్ ఆఫీసర్ నవనీత్,జూనియర్ సర్వే ఆఫీసర్ నరేష్





తదితర అధికారులు పాల్గొన్నారు.

## 99రోజుల ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక





**నెన్నెల్,మే29(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నెన్నెల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళా సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 36మహిళా సంఘాల గ్రూపులకు బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ.5 కోట్ల34 లక్షల రుణాల చెక్కులు పంపిణీ చేశారు.అలాగే నెన్నెల్ మహిళా ఉత్పత్తిదారుల సంఘాలకు అటుకుల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ.31లక్షల 50వేల ఆర్థిక సహాయం అందజేశారు.పశు గ్రాసం పెంపకం,షాప్ కట్టర్లు పెరటి కోళ్ల పెంపకం కోసం మరో రూ.5 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మహమ్మద్ ఇబ్రహీం,మండల ప్రాజెక్టు మేనేజర్ త్రయంబకేశ్వర్, మండల ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ వెంకట రాజయ్య,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,మహిళా సంఘాల మండల అధ్యక్షురాలు ఎస్కురి అమృత,మహిళా సంఘాల సభ్యులు,అధికారులు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

## ప్లాటినం సర్టిఫైడ్ ఏక్మో సెంటర్ గా యశోద హాస్పిటల్స్..




**మంచిర్యాల,మే29(సూర్యరేఖ)** ప్రపంచ స్థాయి ట్రాన్సప్లంట్ కేర్,ఎయిర్ అంబులెన్సు సేవలతో భారతదేశంలోని ఏకైక ప్లాటినం సర్టిఫైడ్ ఏక్మో సెంటర్ గా హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ నిలిచాయని హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు.ఏక్మో ప్రమాణలకు గ్లోబల్ స్టాండర్డ్స్ కలిగిన ఎక్స్‌ట్రా కార్పొరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజషన్ ద్వారా లైఫ్ సపోర్ట్ ఎక్సెలెన్స్ కోసం అత్యున్నత స్థాయి ప్లాటినం అవార్డు వచినట్టు హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం మంచిర్యాలలోని ప్రైవేట్ హోటల్ లో యశోద హాస్పిటల్,హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ సిధార్ధ ఆధ్వర్యంలో అనారోగ్య నివారణ చెర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా డాక్టర్ సిధార్ద మాట్లాడుతూ...ఎక్స్‌ట్రా కార్పొ రియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజషన్ ప్లాటినం ద్వారా పేషెంట్ భద్రత పెరుగుతుందన్నారు.ఏక్మో అనేదే ఆధునిక వైద్య విధానంలో అత్యంత సంక్లిష్ట లైఫ్ సపోర్ట్ థెరిపీలో ఒకటన్నారు.యశోద హాస్పిటల్స్ లో విఏ,వివి,ఈసిపిఆర్,ఏక్మో,కాంప్లెక్స్ మల్టీ ఆర్గాన్ సపోర్ట్ సేవలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్, హైటెక్ సిటీ అసిస్టెంట్ మేనేజర్ పాలకుర్తి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ఇందిరానగర్ రోడ్ నెంబర్ -1లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



**ఉప్పల్,మే29(సూర్యరేఖ)** ఇందిరానగర్ లో గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఎట్టకేలకు ప్రారంభించారు.జరుగుతున్న పనులను స్థానిక బస్తీ వాసులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు పర్యవేక్షించారు.ఇందిరానగర్ చిన్న బ్రిడ్జి నుండి వెళ్లి ఇంద్రానగర్ ఎడమ చేతికి మొదటి లైన్ లో సిమెంట్ రోడ్లు వేస్తున్నట్లు సాయిజన్ తెలియజేశారు.ఇదే కాంట్రాక్టర్ కు ఇందిరానగర్ లోని నోబుల్ స్కూల్ ఇంద్రస్కూల్ వద్ద కూడా కొంత నూతన సిమెంటు రోడ్డు మంజూరు అయిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేకల ముత్యంరెడ్డి,కట్ట బుచ్చన్న గౌడ్,చంద్రశేఖర్,ఆశు,అమీర్,దేవులపల్లి యాదగిరి,ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ వర్కింగ్ జర్నలిస్టుల హక్కు..

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు

**మంచిర్యాల,మే29(సూర్యరేఖ)** అక్రిడిటేషన్ కార్డులు వర్కింగ్ జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులని,వాటిని ఎవరి ప్రసాదంగా భావించరాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్)జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు,జిల్లా కార్యదర్శి గడ్డం సత్యాగౌడ్,లు స్పష్టం చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగిసి రెండేళ్లు దాటినా కొత్త కార్డుల జారీ ప్రక్రియ పూర్తి కాకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు.జిల్లాలో అర్హత కలిగిన అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులు ఇప్పటికీ అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఈ కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు నాలుగో స్థంభంగా పని చేస్తూ ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని,అలాంటి జర్నలిస్టుల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పారదర్శకంగా వ్యవహరించాలని, రాజకీయ లేదా వ్యక్తిగత సిఫారసులకు తావు లేకుండా నిబంధనల ప్రకారం అర్హుల జాబితాను ఖరారు చేయాలని సూచించారు.నిజంగా జర్నలిజాన్ని వృత్తిగా కొనసాగిస్తున్న వర్కింగ్




జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కల్పించాలని,ఇంటి స్థలాలు,ప్రత్యేక ఆరోగ్య కార్డులు,ప్రమాద బీమా సౌకర్యాలు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.అలాగే జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో పూర్తి ఫీజురాయితీతో విద్య అందించే విధంగా ప్రత్యేక పథకాలు రూపొందించాలని సూచించారు.ప్రతి జర్నలిస్టుకు కనీసం రూ.10లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రమాదాల నుంచి రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని కోరారు.జర్నలిస్టుల సంక్షేమం,భద్రత,హక్కుల పరిరక్షణ కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కామెర వెంకటస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యుడు సానగొండ శ్రీనాథ్,కమిటీ సభ్యులు సతీష్, సురేందర్,సందేవేని నరసయ్య యాదవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి చెక్..

చందాలు వేసుకొని భారీ డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను

పునర్ నిర్మించిన కండ్లకోయ గ్రామస్తులు..

**మేడ్చల్,మే29(సూర్యరేఖ)** నెలల తరబడి డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న కండ్లకోయ గ్రామ ప్రజలు,స్థానిక నాయకులు చివరకు అధికారుల కోసం ఎదురుచూడకుండా స్వయంగా చందాలు సేకరించి భారీ డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను పునర్నిర్మించిన ఘటన స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. కండ్లకోయ గ్రామంలోని మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహం వెనుక ప్రాంతంలో ఉన్న ప్రధాన డ్రైనేజీ మ్యాన్‌హోల్ గత ఆరు నెలలుగా మూసుకుపోవడంతో మురుగునీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.సమస్య కారణంగా దుర్వాసన,దోమల బెడద పెరగడంతో పాటు స్థానికులు అనారోగ్య భయాందోళనలకు గురవుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులు,మున్సిపల్ సిబ్బంది,ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో గ్రామస్తులు,స్థానిక నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.చందాలు సేకరించి అవసరమైన నిర్మాణ సామగ్రిని సమకూర్చి,కార్మికులను ఏర్పాటు చేసి మూసుకుపోయిన డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను పూర్తిగా శుభ్రపరచడమే కాకుండా దెబ్బతిన్న భాగాలను మరమ్మతు చేసి పునర్నిర్మించారు. గ్రామస్తుల శ్రమదానం,స్థానిక నాయకుల సహకారంతో చేపట్టిన ఈపనుల ద్వారా డ్రైనేజీ నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. దీంతో నెలలుగా ఇబ్బందులు పడుతున్న



ప్రజలకు తాత్కాలిక ఉపశమనం లభించింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు.ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన సమస్యను సైతం పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే తమ సొంత నిధులతో మ్యాన్‌హోల్‌ను పునర్నిర్మించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కండ్లకోయ గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నాయకుడు ఎస్.రాజేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు హరికృష్ణ,ప్రవీణ్ మహేందర్,గ్రామ యువకులు,కాలనీవాసులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణ అత్యంత అవసరం..

తెలంగాణ ఉద్యానవిశ్వవిద్యాలయం ఉపకులపతి డా.దండా రాజిరెడ్డి

**రాజేంద్రనగర్,మే29(సూర్యరేఖ)** రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణ అత్యంత అవసరమని శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.దండా రాజిరెడ్డి అన్నారు.దీనికి రైతులే టార్చ్ బేరర్ లుగా ముందుండి నడిపించాలని కోరారు.భవిష్యత్తులో సంభవించనున్న సూపర్ ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎరువులు,పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ సమగ్ర పోషక నిర్వహణ (ఐ ఎన్ఎం),సమగ్ర పురుగు నియంత్రణ (ఐపీఎం) పద్ధతులను రైతులకు విస్తృతంగా చేర్చాలని విస్తరణ నిపుణులను సూచించారు.శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం(స్కల్టు)ఆధ్వర్యంలో ములుగు, సిద్ధిపేటలోని విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయలో జోనల్ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ అడ్వైజరీ కమిటీ (జరీకి)సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి విశ్వవిద్యాలయ గౌరవ ఉపకులపతి డా.దండా రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.జీవ నియంత్రణపద్ధతులు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో కీలకమని రాజిరెడ్డి అన్నారు.అధిక ఎరువుల వినియోగం వల్ల నేల కాలుష్యం పెరిగి మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. రైతులకు అవగాహన కల్పించే విస్తరణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ప్రతి 50కిలోమీటర్ల పరిధిలో ఒక వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసే విధంగా ప్రామాణిక విధానాలు(సోప్స్)అమలు చేయాలని తెలిపారు.అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాల ప్రభావాలను తగ్గించే సాంకేతిక పరిజ్ఞానాలపై శాస్త్రవేత్తలు దృష్టి సారించాలని కోరారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అగ్రి హార్టీ సొసైటీ కార్యదర్శి,ఐసిఏఆర్ పాలక మండలి సభ్యులు కె.వీరభద్రరావు మాట్లాడుతూ...తెలంగాణలో పాడైపోయిన పాలీహౌస్‌ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలిఫోర్నియా వంటి వాతావరణ పరిస్థితులు తెలంగాణ లోను ఉండటంతో రాష్ట్రంలో పలు ఉద్యాన పంటలకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. బాలానగర్ సీతాఫలం,ద్రాక్ష తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెచ్చే పండ్లుగా అభివర్ణించారు.నేల ఆరోగ్య పరిరక్షణకు బోన్ మీల్,బ్లడ్ మీల్ వంటి సేంద్రీయ పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.తెలంగాణలో విస్తృతంగా చెట్ల నాటకం చేపట్టాలని,500మంది



రైతులతో కలిసి 1000ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సీసీఎంబి,ఎన్ఐఎన్ వంటి జాతీయస్థాయి సంస్థలతో సమన్వయం చేసుకొని పరిశోధనలు చేపట్టాలని సూచించారు.ఆకుల విశ్లేషణకు అటామిక్ అబ్సార్షన్ ఫోటోమీటర్ ద్వారా15--30నిమిషాల్లో ఫలితాలు పొందవచ్చని వివరించారు.కిసాన్ కార్డుల వినియోగం రైతులకు ఎంతో ప్రయోజనకరమని,ఉద్యాన పంటల సాగుకు రుణాల మంజూరులో నాబార్డ్ ముఖ్యపాత్ర పోషిస్తోందన్నారు. సమావేశంలో ఉద్యానశాఖ సంయుక్త ఉద్యాన సంచాలకులు సంగీత లక్ష్మి,జిల్లా ఉద్యాన శాఖాధికారులు (ధసోస్),ఉద్యాన అధికారులు(హోస్), విశ్వవిద్యాయ అధికారులు రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.భగవాన్,యూనివర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్ కె.వీరాంజనేయులు,డాక్టర్ జిపి సునందిని,డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ మరియు డీన్ ఆఫ్ పిజి స్టడీస్ డాక్టర్ సురేష్ కుమార్,పరిశోధన సంచాలకులు డాక్టర్ డి. లక్ష్మీనారాయణ,యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం.రాజశేఖర్,డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్.శ్రీనివాసన్,టెక్నికల్ సెక్రటరీ డా.పిడిగం సైదయ్య,ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ డి.విజయ, పిజిఐహెచ్ఎస్ సిబ్బంది,జోనల్ హెడ్‌లు, స్టేషన్ హెడ్‌లు,శాస్త్రవేత్తలు,రైతులు మరియు వంటిమామిడి మార్కెట్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 99రోజుల కార్యాచరణలో భాగంగా ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్..

జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్




**మంచిర్యాల,మే29(సూర్యరేఖ)** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ.. .అంగన్‌వాడీ టీచర్లకు చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ ప్రాముఖ్యతతో పాటు,శిశువు జీవితంలోని మొదటి 1000రోజుల కీలకతపై అవగాహన కల్పించడం జరిగిందని.పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు,మేధో వికాసానికి ఈ కాలం అత్యంత ముఖ్యమని తెలిపారు.పోషకాహార లోప నిర్మూలన,పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని అంగన్‌వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యక్రమం గోడప్రతులను ఆవిష్కరించి,అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రదర్శించేందుకు అందజేశారు.ఈ కార్యక్రమం మంచిర్యాల ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత నిధులతో విద్యుత్ తీగల మార్పు..

ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్ వేణుగౌడ్

**మేడ్చల్,మే29(సూర్యరేఖ)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కౌన్సిలర్ నాతి వేణుగోపాల్ గౌడ్ నెరవేర్చడం పట్ల 15వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి 15వ వార్డు బర్మాజిగూడ గ్రామంలో11కె.వి విద్యుత్ తీగల మార్పును కౌన్సిలర్ నాతి వేణుగోపాల్ గౌడ్ తన సొంత నిధులతో శుక్రవారం విద్యుత్ సిబ్బంది సహకారంతో చేయించారు. గతంలో సదరు11కె.వి విద్యుత్ తీగల వలన వార్డు ప్రజలు పడిన సమస్యలకు పరిష్కారం దొరికినందున స్థానిక ప్రజలు కౌన్సిలర్ నాతి వేణుగోపాల్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వేణుగౌడ్ మాట్లాడుతూ...వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూనే వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు.వార్డు పరిధిలో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు శ్రీధర్,బట్టు మధు,సత్యనారాయణ, బట్టు బిక్షపతి,శంకర్,శివకుమార్,నర్సింగ్ రావు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ ఇన్‌పుట్ల దుకాణాలపై సంయుక్త తనిఖీలు..



**మందమర్రి,మే29(సూర్యరేఖ)** రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు అందేలా చూడటానికి మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పోలీస్,రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి శుక్రవారం మండలంలోని పలు వ్యవసాయ ఇన్‌పుట్ల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సమయంలో దుకాణాల్లో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నిల్వలను పరిశీలించిన అధికారులు వాటి నాణ్యత,గడువు తేదీలు,స్టాక్ రిజిస్టర్లు,లైసెన్సులు, విక్రయ బిల్లులు,ధరల ప్రదర్శనపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.రైతులను మోసం చేసే విధంగా నకిలీ లేదా నాసిరకం ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని దుకాణ యజమానులను హెచ్చరించారు.అధిక ధరలకు విక్రయాలు జరపకూడదని,ప్రతి విక్రయానికి బిల్లులు ఇవ్వాలని అధికారులుచెప్పారు. రైతులు కూడా కొనుగోలు చేసిన ప్రతి ఉత్పత్తికి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని,ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గమనిస్తే వెంటనే వ్యవసాయశాఖకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్,ఏఎస్సై రవీందర్,వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యంతిరుపతి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# హెచ్.టీ పత్తి విత్తనాలు మానవ ఆరోగ్యానికి హానికరం..





సింగరేణి ఏఓ భట్టు అశోక్ కుమార్
వేసవి దుక్కులతో రైతులకు మేలు..చీడపీడల నివారణ
పంట అవశేషాలను కాల్చొద్దు..భూసారాన్ని కాపాడుకుందాం.

**కారేపల్లి,మే29(సూర్యరేఖ)** మానవ ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగించే హెచ్.టీ (హెర్బిసైడ్ టాలరెంట్)పత్తి విత్తనాలను రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ సాగు చేయవద్దని సింగరేణి మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సింగరేణి మండలంలోని రేలకాయలపల్లి,గుంపెళ్లగూడెం,ఉసిరికాయలపల్లి, రావోజీతండా, చర్లపల్లి గ్రామాలలో విత్తనాల ఎంపిక, వానాకాలం సాగుకు రైతులను సంసిద్ధం చేయడంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. .రైతులకు పలు కీలక సూచనలు చేశారు.పంట అవశేషాలను కాల్చడం శ్రేయస్కరం కాదు.వరి, మొక్కజొన్న,ప్రత్తి పంటల అనంతరం మిగిలే పంట అవశేషాలను పొలాల్లోనే కాల్చివేయడం వల్ల భూమిలో ఉండే మేలు చేసే సూక్ష్మజీవులు,పోషకాలు నశించిపోతాయని ఏఓ ఆందోళన వ్యక్తం చేశారు.దీనివల్ల భూసారం దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయన్నారు.అలా కాకుండా,రోటోవేటర్ ద్వారా పంట అవశేషాలను భూమిలోనే కలియదున్నడం వల్ల సేంద్రీయ కర్బనం పెరిగి, పంటకు అవసరమైన అన్ని రకాల పోషకాలు అందుతాయని వివరించారు.

వేసవి దుక్కులతో చీడపీడలకు చెక్.! రైతులు వేసవి కాలంలో లోతు దుక్కులు దున్నుకోవడం ఎంతో లాభదాయకమని,దీనివల్ల భూమి పొరల్లో ఉండే శత్రు పురుగులు,గుడ్లు నశించి చీడపీడల ఉధృతి తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే,భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని,తేమ లేనప్పుడు విత్తితే మొలక శాతం తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. లైసెన్స్ డీలర్ల వద్దే కొనుగోలు చేయండి.. గ్రామాల వెంబడి తిరుగుతూ అనధికారికంగా విత్తనాలు అమ్మే వారి వద్ద నకిలీ ముప్పు ఉంటుందని,అలాంటి వారిని నమ్మకూడదని హెచ్చరించారు.విత్తనాలను కేవలం ప్రభుత్వం గుర్తించిన,లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.విత్తనాలు కొనే ప్రతిసారీ రైతులు విధిగా నగదు రసీదు (బిల్లు) తీసుకోవాలని సూచించారు. రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి.. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు,సబ్సిడీలు పొందాలంటే రైతులందరూ తమ పరిధిలోని ఏఈఓ ల వద్ద విధిగా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, యూరియా సరఫరా కోసం ఫోన్ నెంబర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఈ క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాల్లో అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు నరేష్,మహేష్,ప్రమీల,మున్నీ,చంద్రకళతో పాటు ఆయా గ్రామాల రైతులు,వ్యవసాయ అనుబంధ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామాయంపేటలో మహిళ శక్తికి ఆర్థిక బలం..

**19 మహిళా సంఘాలకు రూ.2.18 కోట్ల బ్యాంకు రుణాల పంపిణీ..**

ఘనంగా రామాయంపేటలో మహిళ వారోత్సవాలు..






**రామాయంపేట,మే29(సూర్యరేఖ)** మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పెద్దపీట వేసింది.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళ వారోత్సవాల్లో రామాయంపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన లోన్ మేళా కార్యక్రమం మహిళల్లో నూతన ఆత్మవిశ్వాసాన్ని నింపింది.ఈ సందర్భంగా 19స్వయం సహాయక సంఘాలకు రూ.2 కోట్లు18లక్షల విలువైన బ్యాంకు రుణాల చెక్కులను మహిళ సంఘాల సభ్యులకు అందజేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) రామాయంపేట తరపున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మే25నుంచి 30 వరకు జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో మహిళ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం రామాయంపేటలో జరిగిన కార్యక్రమానికి పురపాలక సంఘం గౌరవ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్ ముఖ్య అతిథులుగా హాజరై మహిళా సంఘాల సభ్యులకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయం సహాయక సంఘాలు బలమైన వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని కుటుంబాభివృద్ధితో పాటు సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, మెప్మా టీఎంసీ సునిత,మహిళా సంఘాల సభ్యులు, రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లుట్ల గ్రామ అంబేద్కర్ విగ్రహానికి రూ.30వేల విరాళం..



**శివంపేట,మే29(సూర్యరేఖ)**పిల్లుట్ల గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ అభివృద్ధి నిమిత్తం యతిన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,ప్రముఖ సామాజిక సేవకులు శ్రీమేఘావత్ రవి రూ.30వేల విరాళాన్ని అందజేశారు.సమాజ అభివృద్ధి,విద్యా ప్రోత్సాహం మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండే మేఘావత్ రవి గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందించడం అభినందనీయమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు చేరవేయడంలో విగ్రహాల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు.అంబేద్కర్ విగ్రహ అభివృద్ధికి విరాళం అందించిన శ్రీమేఘావత్ రవికి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బాలేష్,బుచ్చి బాలేష్,దాసరి కృష్ణ,లచ్చయ్య,రాజు,బాలు మరియు గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, యువకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కీ బోర్డు వాయించడంలో గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించిన కోరని అమ్యార కమల్

**రాజేంద్రనగర్,మే29(సూర్యరేఖ)**




హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 2వ తేదీన నగరంలో 777మంది చిన్నారులతో నిర్వహించిన సామూహిక కీ బోర్డు వాయించే కార్యక్రమంలో పాల్గొన్న బుద్వేల్ నివాసి కోరని అమ్యార కమల్ శుక్రవారం గిన్నీస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకున్నారు.గచ్చిబౌళి స్టేడియంలో శుక్రవారం జరిగిన సర్టిఫికెట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ నిర్వాహకులు పాస్టర్ ఆగస్టీన్ చేతుల మీదుగా కోరని అమ్యార కమల్ సర్టిఫికెట్ అందుకున్నారు.తమ మనుమరాలు చిన్న వయస్సులోనే గిన్నీస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకోవడం పట్ల తాత కోరని దేవదానం,బాలిక తల్లిదండ్రులు కోరని అభిషేక్, జోహో శ్యామ,లు హర్షం వ్యక్తం చేశారు

## బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎం వద్ద విజ్ఞప్తి



**బెల్లంపల్లి,మే29(సూర్యరేఖ)** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,పట్టణ ప్రస్తుత పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించారు.పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించాలని కోరారు .దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రాహుల్ గాంధీతో కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ యాదవ్ భేటీ

**శేరిలింగంపల్లి,మే29(సూర్యరేఖ)**



లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు మరబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఢిల్లీలో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన జరుగుతున్న తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.?ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని స్థానిక రాజకీయ పరిణామాలు,పార్టీ క్షేత్రస్థాయి పరిస్థితులపై రాహుల్ గాంధీ ఆరా తీశారు.అలాగే తరతరాలుగా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూ,తన తండ్రి స్వర్గీయ మరబోయిన సత్యనారాయణ యాదవ్ పార్టీకి అందించిన సేవలను అనిల్ కుమార్ యాదవ్ ఈ సందర్భంగా రాహుల్‌కు వివరించారు.2018లో శేరిలింగంపల్లిలో జరిగిన బహిరంగ సభకు సంబంధించిన విషయాలను కూడా రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు.?భారత భావి ప్రధాని రాహుల్ గాంధీని కలిసి,క్షేత్రస్థాయి విషయాలపై చర్చించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఇది తనపై మరింత బాధ్యతను పెంచిందని అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఈ భేటీకి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆవంచ గ్రామంలో ఐజి గోదాంని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా



**నర్సాపూర్,మే29(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో తమ పంటలకు జరిగిన నష్టం కొనుగోళ్లలో జాప్యంపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులుశ్రీధర్ గుప్త అవంచ గ్రామంలోని గోదాంలో గల వడ్లను పరిశీలిస్తూ రైతులకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చి ఈ విషయంలో వారి ప్రయోజనాల కోసం వాదిస్తానని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు..

## ఉద్యోగ విరమణ పొందిన గుండాల నర్సింహ్మా

**రాజేంద్రనగర్,మే29(సూర్యరేఖ)**



రాజేంద్రనగర్ లోని ప్రాజెక్టు డైరెక్టరేట్ ఆన్ ఫౌల్ట్రీ (పీడీపీ)లో స్కిల్డ్ సపోర్టింగ్ స్టాఫ్(ఎస్ఎస్ఎస్) ఉద్యోగం చేస్తున్న రాజేంద్రనగర్ నివాసి గుండాల నర్సింహ్మా శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్)అనుబంధ సంస్థ అయిన పీడీపీలో 37 సంవత్సరాలుగా గుండాల నర్సింహ్మా ఉద్యోగం చేశారు.అందరితో కలుపుగోలుగా ఉండే నర్సింహ్మాను ఆసంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎన్ చటర్జీతో పాటు శాస్త్రవేత్తలు, అధికారులు,ఉద్యోగులు,కుటుంబ సభ్యులు,చిన్ననాడు తనతో కలసి చదువుకున్న మిత్రులు కలసి ఘనంగా సన్మానించారు. కూరగాయల నర్సమ్మ కుమారుడైన గుండాల నర్సింహ్మా శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఐష్టైశ్వర్యాలతో విలసిల్లాలని భగవంతుణ్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గుండాల నర్సింహ్మా సతీమణి గుండాల పుష్పకళ, సోదరులు గుండాల క్రిష్ణ,గుండాల శ్రీనివాస్,గుండాల వెంకటేశ్, ల కుటుంబ సభ్యులతో పాటు కుమారులు యశ్వంత్, ప్రణయ్,శ్వేత,తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించేలా చర్యలు తీసుకోవాలి..






జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మే29(సూర్యరేఖ)** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా,జాతీయ రహదారులు,రోడ్లు భవనాలు, ఆర్.టి.సి.,విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని,వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాహ్-వీర్ కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారుల పైన ప్రమాదానికి గురైన క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకురావడానికి ఎవరైతే ముందుకు వస్తారో వారికి ప్రభుత్వం ద్వారా పారితోషకం అందించడం జరుగుతుందని,అదే విధంగా జిల్లాలో రహత్ కార్యక్రమంలో భాగంగా 4 ప్రభుత్వ ఆసుపత్రులు, జిల్లా ప్రభుత్వాసుపత్రి, చెన్నూర్, బెల్లంపల్లి, లక్సెట్టిపేట సామాజిక ఆరోగ్య కేంద్రాలు,మెడిలైఫ్, టచ్,అభయ,ఆరోగ్యశ్రీ ప్రైవేటు ఆసుపత్రులలో జాతీయ రహదారుల పైన ప్రమాదానికి గురైన క్షతగాత్రులకు ఉచితంగా వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని తెలిపారు.రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు,తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని,జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్,లైటింగ్,జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని,గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్,ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు,హెచ్చరిక బోర్డులు,జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని,వారి వివరాలు,పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు.అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని,గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భీమారం పోలీసుల దాడుల్లో నకిలీ పత్తి విత్తనాల స్వాధీనం..






ఇద్దరు అరెస్ట్..నలుగురు పరారీ

101కిలోల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత..

రైతులను మోసం చేస్తున్న ముఠాపై పోలీసుల ఉక్కుపాదం..

అధిక దిగుబడి పేరుతో రైతులకు టోకరా..

**చెన్నూర్,మే29(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలకు పాల్పడుతున్న ముఠాపై పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి 101 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.అరెస్టు చేసిన వారిలో చావలి వెంకటేశ్వర్లు,దుర్గం రాములు ఉన్నారు. నిందితుల వద్ద లభ్యమైన విత్తనాల విలువ సుమారు రూ.2,02,000ఉంటుందని అధికారులు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం,భీమారం గ్రామంలో ఒక వ్యక్తి ఇంట్లో ప్రభుత్వం నిషేధించిన నకిలీ పత్తి విత్తనాలను నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో భీమారం ఎస్సై ఏ.రాజేందర్,మండల వ్యవసాయ అధికారి ఏ.సుధాకర్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంట్లో నిల్వ ఉంచిన మూడు సంచుల్లో నకిలీ పత్తి విత్తనాలు గుర్తించారు.విచారణలో నిందితుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఇంకోలు గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు అధిక దిగుబడి వస్తుందని నమ్మబలికి అధిక ధరలకు విక్రయించినట్లు అంగీకరించాడు.ఒక్క కిలో విత్తనాన్ని రూ.1600కు కొనుగోలు చేసి రైతులకు రూ.2000 చొప్పున విక్రయించినట్లు వెల్లడైంది.కొంతమంది రైతులకు ఇప్పటికే విత్తనాలు విక్రయించి,మిగిలిన వాటిని ఇంట్లో నిల్వ ఉంచినట్లు పోలీసులు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.నకిలీ విత్తనాల వాడకం వల్ల భూమి సారవంతం తగ్గిపోవడంతో పాటు పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే వినియోగించాలని సూచించారు.నకిలీ విత్తనాల పట్టివేతలో చాకచక్యంగా వ్యవహరించిన భీమారం ఎస్సై ఏ.రాజేందర్ మరియు పోలీసు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డీసీపీ అభినందించారు.

## ఘనంగా ముగిసిన ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం..

పాల్గొన్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి







**రాజేంద్రనగర్,మే29(సూర్యరేఖ)** బీజేపీ పార్టీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ప్రగతి రిసార్ట్ లో నిర్వహిస్తున్న రెండవ రోజు ముగింపు ప్రశిక్షనా మహాభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరై ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ముఖ్యనాయకులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ముఖ్యఅతిథులు వారు మాట్లాడుతూ...పార్టీ చరిత్ర వికాసం అంశంపై ప్రత్యేక సమావేశంలో బిజెపి జాతీయ నాయకుడు మురళీధర్ రావు పాల్గొని పార్టీ సిద్ధాంతాలు కార్యకర్తల పాత్ర భవిష్యత్ కార్యాచరణపై మార్గ నిర్దేశం చేయడం జరిగింది.భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీని సంస్థగతంగా భూత్ స్థాయి నుంచి అన్ని విధాలుగా బలో అందరు కలిసికట్టుగా బలోపేతం చేయాలని,మరొకసారి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరికీ దిశా నిర్దేశం చేశారు.

## భవన నిర్మాణరంగ సమస్యలపై గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ ఆందోళన..



**శేరిలింగంపల్లి,మే29(సూర్యరేఖ)** గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక వర్గ సభ్యుల సమావేశం శుక్రవారం నిర్వహించారు .సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు మాట్లాడు తూ...ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా సెంట్రింగ్ కాంట్రాక్టర్లు రేట్లు పెంచమనడం సమంజసం కాదని,నిర్మాణరంగ ఇబ్బందులను గమనించి సమ్మె విరమించాలని కోరారు.అంతర్జాతీయ యుద్ధాల వల్ల మెటీరియల్ ధరలు పెరిగి చిన్న బిల్డర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.రాజా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.?ప్రభుత్వం మార్కెట్ విలువలను పెంచే ప్రయత్నాలను విరమించుకోవాలని ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ స్వప్న శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.జనరల్ సెక్రెటరీ పి.బి.ఎస్.విశ్వనాథ్ మాట్లాడుతూ...విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరును ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌తో ముడిపెట్టవద్దని,వైఎస్సార్ హయాంలో లాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ ఛార్జీలను తగ్గించి కస్టమర్లను ఆదుకోవాలని కోరారు.బిల్డింగ్ పర్మిషన్ సమయంలో ప్రభుత్వం వసూలు చేసే లేబర్ సెస్ నుంచే సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని టెక్నికల్ అడ్వైజర్ సుమా రామకృష్ణ సూచించారు. సమావేశంలో పులి మురళి,ఉపేందర్ రెడ్డి,చక్రపాణి, వాసుదేవరావు,రామకృష్ణ,విజయ ప్రతాపరెడ్డి, కొండారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పీ.రాజు




**దామరగిద్ద,మే29(సూర్యరేఖ):** మక్తల్ పోలీస్ స్టేషన్ (స్టేషన్ హౌస్ ఆఫీసర్)గా ఎస్ఐ పి.రాజు బాధ్యతలు స్వీకరించారు.ఇంతకు ముందు మక్తల్ ఎస్సైగా విధులు నిర్వహించిన భాగ్యలక్ష్మి రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై పి.రాజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేసి మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీసింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు.ప్రజలు ఎలాంటి సమస్యలైనా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలని సూచించారు.గ్రామాల్లో అక్రమ కార్యకలాపాలు,మత్తు పదార్థాల వినియోగం, పేకాట, గంజాయి రవాణా,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు.మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని,యువత చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు.

## పదవ తరగతిలో సతా చాటిన విద్యార్థులకు పిఆర్టియు ఆధ్వర్యంలో అవార్డుల పంపిణీ

పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట,మే29(సూర్యరేఖ): నారాయణపేటలో పీఆర్టియు ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డుల ప్రధానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడా,పాడి పరిశ్రమాభివృద్ధి,పశుసంవత్సర్ధిక శాఖ మంత్రి వీ.శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మంత్రి శ్రీహరి సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..అత్యధిక మార్కులు సాధించిన విదర్థులకు పీఆర్టి యు ఆధ్యర్యంలో అవార్డ్స్ ఇవ్వడం అభినందనియమన్నారు.విద్యార్థుల శ్రద్దగా చదివి ఉన్నంతస్థాయికి ఎదగాలన్నారు.ప్రయివేట్ స్కూలలో కన్నా ప్రభుత్వం పాఠశాలలోనే గురువులు నాణ్యమైన విద్య అందిస్తారన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత శాతంలో గతంలో కన్నా నారాయణపేట జిల్లా 19 నుండి 14 కు ఏగాబాకిందన్నారు.రాబోయే రోజులో 1 వ స్థానానికి రాణిశీ చేల కృషి చేయాలన్నారు.గతంలో పాఠశాలలు తెరిసిన వెంటనే బుక్స్,ఘుస్,బ్యాగులు ఇస్తున్నామన్నారు.కాస్మోటిక్ చర్జస్,డైట్ చరుర్జెస్ పెంచామని,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిశీచాలని,అలాగే ఎస్ఎస్సి తరువాత వచ్చే ఆరు సంవత్సరాలు ఉపాధ్యాయల తల్లిదండ్రుల మాట విని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.రాష్ట్రా పౌరుల తలరాత మార్చె బాధ్యత ఉపాధ్యాయల చేతులో ఉంది.ఎక్కువ మార్కులు సాదించిన విద్యార్థుల ఫొటోలు ప్లెక్సీ లో పెట్టిస్తే మిగితా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది.ఉపాధ్యాయల సమస్యలను పరిష్కారంచాలనే ఉదేశ్యం తో పదోన్నతలు బదిలీలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వ బడులను బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిదీ పైన ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక,జిల్లా విద్య శాఖ అధికారి గోవింద రాజు,పిఆ ర్టియూ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి,సూర్మీ రమేష్,అద్దన్ సత్య నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం..





ధర్మయ్య అంకిత భావంతో చేసిన సేవలు మరువలేనివి..
విధి నిర్వహణలో అందించిన సేవలు చిరస్థాయిలో నిలుస్తాయి..
అదనపు కలెక్టర్,జెడ్పి సీఈవో డీ.పురుషోత్తం
ఘనంగా అటెండర్ ధర్మయ్య పదవీ విరమణ,అభినందన సభ..

**మరిపెడ,మే29(సూర్యరేఖ)** ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని ,ప్రభుత్వ కార్యాలయంలో అటెండర్ గా అంకితభావంతో బల్లెం ధర్మయ్య చేసిన సేవలు మరవలేనివి అని జెడ్పి సీఈవో,జిల్లా అదనపు కలెక్టర్ డీ.పురుషోత్తం అన్నారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక భార్గవి ఫంక్షన్ హాల్ లో ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అటెండర్ బల్లెం ధర్మయ్య పదవీ విరమణ,అభినందన సభ ఘనంగా జరిగింది.ఈ సభకు ఆయన ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...జిల్లాలోని అతిపెద్ద మండలం అయిన మరిపెడలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంతో ఓపికతో సుదీర్ఘంగా 38సంవత్సరాలు ఉత్తమ సేవలందించినందుకు ఆయనకు వారి కుటుంబ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు.ఆఫీస్ అటెండర్ గా ఉంటూ ఎంతోమంది అధికారులకు మార్గదర్శకంగా నిలిచారని వచ్చిన వారందరినీ ఎలా పనిచేయాలని తన అనుభవం ద్వారా నేర్పించేవారని పేర్కొన్నారు.ధర్మయ్య లాంటి వారి సేవలను స్ఫూర్తిగా తీసుకొని నేడు పనిచేస్తున్న అటెండర్లు ఆదర్శంగా సేవలందించాలని,ఆఫీసు కార్యాలయం సిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని,విధి నిర్వహణలో అందించిన సేవలు చిరస్థాయిలో నిలుస్తాయన్నారు.అనంతరం ధర్మయ్య దంపతులకు ప్రశంసల పత్రం అందించి శాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వేణుగోపాల్ రెడ్డి,ఎంఈఓ గాదె అనితదేవి,ఎంపీఓ సోమ్లా నాయక్,ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఇమామ్ సాబ్,జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, సూపరింటెండెంట్ యాకూబ్,నూతన,పాత పంచాయతీ కార్యదర్శులు, అధికారులు,కార్యాలయ సిబ్బంది,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక శాంతి కోసం ధ్యానసదస్సు







**రాజేంద్రనగర్,మే29(సూర్యరేఖ):** గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీ శాంతి సరోవర్ క్యాంపస్‌లో శుక్రవారం ఉదయం పదిన్నరకు మీడియా సదస్సు నిర్వహించారు. మీడియా,మెడిటేషన్ అండ్ సొసైటల్ పీస్ అంశం మీద జరిగిన సదస్సులో మీడియా ప్రతినిధులు దాదాపు 80 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.బ్రహ్మ కుమారీ హైదరాబాద్ సబ్ డివిజన్ డైరెక్టర్ రాజ్‌యోగిని బ్రహ్మకుమారి కుల్‌దీప్ దీదీ ఆహూతులకు ఆశీర్వచనం అందించి,మాట శక్తివంతమైనదన్నారు. మీడియా అంతర్ముఖ శాంతిని సాధించి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు.సమాజానికి బలం నాలుగో స్తంభమేమీడియా అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ.. .ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకమైనది.శాసన,క ార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల పని తీరును సమాజానికి అద్దంలో చూపించే నాలుగో స్తంభం మీడియా.కాబట్టి మీడియా బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.మీడియా స్వేచ్ఛ కోల్పోయినా,అసత్య వార్తాకథనాలు ప్రసారం చేసినా,వార్తల ద్వారా సమాజంలో విభజనకు కారణమైనా ఆ సమాజం బలహీనపడుతుంది. మీడియా విశ్వసనీయత కోల్పోకుండా పనిచేయాలన్నారు .జర్నలిస్టులు ఒత్తిడిని జయించాలన్నా,తమ కలంతో సామాజిక శాంతి సాధించాలన్నా రాజయోగ ధ్యానం ద్వారా తమలో శాంతిని పెంపొందిం చుకోవాలన్నారు .బహుజన హితమే ప్రధానంముంబయికి చెందిన డాక్టర్ సచిన్ పరేబ్ మీడియా ప్రతినిధులకు ఆరోగ్య సూచనలు చేశారు.ఒత్తిడి వల్ల గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది.రక్తపోటు పెరుగుతుంది.మెదడు పనితీరు మందగిస్తుంది.కాబట్టి విశ్రాంతి,సమతుల ఆహారం,క్రమబద్ధమైన జీవనశైలిని అనుసరించాలి.నిద్రకు ముందు మొబైల్ చూడడం మానేయాలన్నారు.మౌంట్ అబూలోని బ్రహ్మకుమారి ప్రధాన కార్యాలయం నుంచి మీడియా వింగ్ చైర్‌పర్సన్ రాజయోగి బీకే కరుణ వర్చువల్‌గా తన సందేశాన్నిచ్చారు.జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ సురేశ్ వర్మ మీడియా తమ వార్తా కథనాల్లో దూరదర్శన్ నినాదం సత్యం,శివం,సుందరం,ఆకాశవాణి నినాదం బహుజన హితాయ, బహుజన సుఖాయ' సూత్రాలను పాటించాలన్నారు.రాజయోగ టీచర్ సిస్టర్ అంజలి,సిస్టర్ ఉమారాణి,హైదరాబాద్ మీడియా కోఆర్డినేటర్ బ్రహ్మకుమారి కవిత పాల్గొన్నారు.వక్తలందరూ విలేఖరుల న్యూస్ రూమ్ ఒత్తిడికి ధ్యానమే సమర్థవంతమైన పరిష్కారం అని సూచించారు.

**అనుక్షణం అప్రమత్తత**

**ఇన్ఫర్మేషన్,మిస్ ఇన్ఫర్మేషన్,డిస్ ఇన్ఫర్మేషన్...**

ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వార్తా కథనంలో కీలకమైన సమాచారం లోపిస్తుంది.ఆ సమాచారలోపం ఆ కథనాన్ని తప్పుడు సమాచారంగా మారుస్తుంది.కాబట్టి జర్నలిస్టులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి.విధి నిర్వహణలో ఒత్తిడి రాజ్యమేలుతుంది.సమగ్రమైన,సంపూర్ణమైన ఆరోగ్యం గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచనం ఏమిటంటే 'మెంటల్, ఫిజికల్, సోషల్,స్పిరిచువల్ హెల్త్' అని చెప్పింది.టెన్షన్ ను జయించాలంటే అటెన్షన్ ఒక్కటే మంత్రం.అది ధ్యానంతోనే సాధ్యం.స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన సాధించగలుగుతాం.కాబట్టి మీడియా వ్యక్తులందరూ ధ్యానం ద్వారా స్వపరివర్తన సాధించాలి.మనసులో గదికి మనకు మనంగా వేసుకున్న తాళాన్ని మనమే తెరవాలి.ఆధునిక మానవుడు అన్నింటినీ జయిస్తున్నాడు. ఒత్తిడిని జయించలేకపోతున్నాడు.దాంతో నిద్రకు దూరమవుతున్నాడు. జంతువులు హాయిగా నిద్రపోతున్నాయి.జ్ఞానాన్ని పెంచుకున్న మనిషి నిద్రకు దూరమవుతున్నాడు.ధ్యానంతో మంచి నిద్ర సాధ్యమవుతుందన్నారు.

## పార్టీకి నమ్మకమైన కార్యకర్త ఉండటం వలనే ఈ జన ప్రభంజనం..

ఎమ్మెల్యే అమిలినేని ఎమ్మెల్యేగా సురేంద్ర బాబు రావడం మీ అదృష్టం..
జోనల్ ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి

ఘనంగా ముగిసిన మొదటి రోజు మహానాడు తెలుగుదేశం పార్టీకి అత్యంత కీలకమైన పసుపు సోదరులకు ప్రతిష్టాత్మకమైన పండుగ మహానాడుకు ఈ సారి వర్చువల్ విధానములో అది కూడా క్లస్టర్లలో నిర్వహించడం గొప్ప విశేషం..ఇలాంటి గొప్ప వర్చువల్ మహానాడుకు అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామంలో జరిగిన వేడుకకు ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ జోనల్ ఇంచార్జ్ రెడ్డప్ప గారి శ్రీనివాస రెడ్డి, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూల నాగరాజు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, క్లస్టర్ నాగరాజులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నేటి సాయంత్రం పాల్గొన్నారు..ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి గారు మాట్లాడుతూ కళ్యాణదుర్గం ప్రాంతానికి ఎమ్మెల్యేగా సురేంద్ర బాబు రావడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు..కేంద్ర ప్రభుత్వం పూర్వోదయ పథకం ద్వారా బీటీపీ పథకానికి నిధులు కేటాయించారని, బీటీపీ కాలువలు పూర్తి చేసి మీ ఎమ్మెల్యే చేతుల మీదుగానే కృష్ణా జలాలు తీసుకువస్థారన్నారు..ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న ఒక్క అభివృద్ధి కూడా చేయలేని జగన్ మాటలను ఇక నమ్మకూడదని, మరో పదిహేను ఏళ్లపాటు టీడీపీ ప్రభుత్వం, ఇక్కడ ఎమ్మెల్యే అమిలినేని నిర్మాణ రంగంలో అపార అనుభవం కలిగిన వారని అలాంటి వారు ఎమ్మెల్యేగా ఉంటే తప్పకుండా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు..44 వసంతాల టీడీపీ పార్టీకి 30 ఏళ్ళు చంద్రబాబు నాయుడు గారు అధ్యక్షుడిగా, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని నేడు మూడవ తరం నాయకుడు నారా లోకేష్ గారు ఆ బాధ్యతలు చేపట్టారని మరింత ఉత్సాహం కార్యకర్తల్లో వచ్చిందన్నారు..ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఎప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేయాలని మా ముఖ్యమంత్రి గారు దిశా నిర్దేశం చేస్తుంటారని, ఎలాంటి తప్పు చేసిన వెంటనే చెప్పి తిరిగి పొరపాట్లు జరగకుండా చూస్తారని అన్నారు, మాజీ మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఒక్క రోజు కూడా అభివృధి గురించి పట్టించుకోకుండా కేవలం ఆమె సంపాదన, అక్రమార్జన, దోచుకోవడానికే ఐదేళ్లు సరిపోయిందన్నారు.. మా యువ నాయకుడు ప్రస్తుతం దేశంలోనే అత్యంత శక్తివంతమైన నాయకుడు నారా లోకేష్ గారు చెప్పిందే చేస్తారు, చేసేదే చెబుతారని, తిమ్మసముద్రంలో పెద్ద పరిశ్రమలు రాబోతున్నాయని, కన్నెపల్లి బ్రిడ్జిని 14 నుంచి 16 నెలల్లో పూర్తి చేసి ఆగ్రామాల ప్రజల చిరకాల కోరిక నెరవేరుస్తామని, ఇంకొకటి వేపలపర్తి గుమ్మగట్ట బ్రిడ్జి ఏర్పాటు కోసం రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు సహకారంతో బ్రిడ్జి మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు..రేపటి రోజున

## యువకులు క్రీడల్లో రాణించాలి..

తెలంగాణ కేసరి టైటిల్ సాధించిన అబూబకర్ ను సన్మానించిన
మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు..




**జల్ పల్లి,మే29(సూర్యరేఖ)** యువకులు డ్రగ్స్,మద్యంకు బానిస కాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే,క్రీడల్లో రానిస్తే మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని బడంగ్ పేట్ సర్కిల్ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, మొహమ్మద్ అఖిల్,సయ్యద్ అఫ్జల్ అహ్మద్,లు అన్నారు.శుక్రవారం మల్లాపూర్ హయత్ కౌంటి కాలనిలో ఇటీవల జరిగిన కుస్తీ పోటీలలో బార్కస్ కు చెందిన అబుబకర్ బామాస్,తెలంగాణ కేసరి టైటిల్ ను రెండవ సారి కూడా విజయం సాధించడంతో కాలనీ అసోసియేషన్ తరపున సన్మానించి మెమెంటో అందజేశామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత క్రిడలో రానించాలన్నారు. క్రీడల్లో రానిస్తే తల్లితండ్రులకు,నివసిస్తున్న ప్రాంతానికి మంచి పేరు వస్తుందన్నారు.త్వరలో కాలనీలా అసోసియేషన్ తరపున క్రీడా పోటీలు ఏర్పాట్లు చేస్తామన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి..

ప్రజాసేవలో సింగారం కమల చూపిన నిబద్ధత చిరస్మరణీయం..
ఆమె సేవలు ఎప్పటికీ ఆదర్శప్రాయం..
మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి
37ఏళ్ల నిరంతర ప్రభుత్వ సేవలకు ఘన వీడ్కోలు







**మరిపెడ,మే29(సూర్యరేఖ)** విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్ సి)లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సిహెచ్ సి)గా విధులు నిర్వహిస్తున్న సింగారం కమల 37సంవత్సరాల సుదీర్ఘ ప్రభుత్వ సేవ అనంతరం శుక్రవారం ఘనంగా పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.వైద్యాధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎమ్‌లు,కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కమల దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ...సింగారం కమల1989లో ఆరోగ్య శాఖలో ఏఎన్ఎమ్‌గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆమె చూపిన అంకితభావం,క్రమశిక్షణ,సేవా తపనకు గాను అనేక పదోన్నతులు పొందాతన్నారు.హెల్త్ సూపర్‌వైజర్,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తించి విశేష సేవలందించారని తెలిపారు.గత సంవత్సరం ఆగస్టులో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా ప్రమోషన్ పొందిన కమల మరిపెడ పిహెచ్ సికి బదిలీపై వచ్చారని,అప్పటి నుంచి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ,గ్రామీణ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారన్నారు.ఆమె సేవలు ఎప్పటికీ ఆదర్శప్రాయమని వైద్యాధికారులు కొనియాడారు.సింగారం కమల తన 37 ఏళ్ల సర్వీసులో ఎన్నో గ్రామీణ కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించారని తెలిపారు. ఆమె సేవా భావం యువ ఆరోగ్య సిబ్బందికి స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.అనంతరం కమల అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ,తన సేవా కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్,డాక్టర్ పూజిత,డాక్టర్ సౌజన్య,డాక్టర్ వెంకన్న,నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,హెల్త్ సూపర్‌వైజర్లు ఆచార్యులు, మాధవి,పల్లె దవాఖానా సిబ్బంది, ఏఎన్ఎమ్‌లు,ఆశా కార్యకర్తలు,కమల కుటుంబ సభ్యులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వర్షాలు కురుస్తున్నా తగ్గని భానుడి ప్రతాపం

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. అయితే ఒకవైపు అకాల వర్షాల కారణంగా వడదెబ్బ మరణాలు చాలా వరకు తగ్గడం ఊరట కలిగిస్తోంది. వర్షాలు కురుస్తున్నప్పటికీ, మరోవైపు భానుడి ప్రతాపంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నేడు (శుక్రవారం), శనివారాల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం నాడు ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. శనివారం నాడు ఈ జిల్లాలతో పాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోనూ వడగాలులు తీవ్రంగా వీస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.తీవ్రమైన ఎండల సమయంలోనే రాష్ట్రంలో వర్ష సూచన ఉంది. శుక్ర, శనివారాల్లో ఉత్తర తెలంగాణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. దీంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. వచ్చే నెల మూడో తేదీ వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఇదే సమయంలో నైరుతి రుతుపవనాల్లో కదలికలు ప్రారంభమయ్యాయని, బంగాళాఖాతంలో ఇవి పైకి కదిలేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఎఓఆ వెల్లడించింది.



**46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. వడదెబ్బకు ఏడుగురు మృతి**

గురువారం తెలంగాణ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఎండలు దంచికొట్టాయి. బుధవారం వాతావరణం కొంత చల్లగా అయినట్లు అనిపించినా, గురువారం నాటికి పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దాదాపు 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీల సెల్సియస్‌ను దాటేశాయి. అత్యధికంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా, నిర్మల్, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, సూర్యాపేట జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలో పెరిగిన ఈ వడదెబ్బ కారణంగా గురువారం ఒక్కరోజే 7 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు చనిపోగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నలుగురు వడదెబ్బకు గురై మృతి చెందారు.

**వడగాల్పుల తీవ్రత.. 79 మండలాల్లో హెచ్చరికలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత ఆందోళనకరంగా మారుతోంది. శుక్రవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 79 మండలాల్లో తీవ్రమైన వడగాలులు, మరో 152 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతాయని అధికారులు తెలిపారు. అలాగే శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

**ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు**

ప్రస్తుతం జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర వరకు ఒక ద్రోణి విస్తరించి ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఎండలతో పాటు అకాల వర్షాలు కూడా కురిసే అవకాశం ఉంది. మే 29 నాడు మార్కాపురం, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. వీటితో పాటు రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

# తెలంగాణ వరికి కేంద్రం బ్రేక్
# 25 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింపు టార్గెట్

**హైదరాబాద్ :** తెలంగాణ గడ్డపై పారుతున్న జలకళతో వరి సాగు రికార్డులు సృష్టిస్తుంటే.. కేంద్ర ప్రభుత్వం మాత్రం దీనికి కళ్లెం వేసేందుకు సిద్ధమైంది. దేశవ్యాప్తంగా వరి సాగును తగ్గించి, ఆ స్థానంలో నూనెగింజలు, పప్పుధాన్యాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కేంద్రం భారీ ప్రణాళికను ప్రకటించింది. రాబోయే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల ఎకరాల్లో వరి సాగును తగ్గించాలని నిర్ణయించగా, అందులో ఏకంగా 10 శాతం అంటే 25 లక్షల ఎకరాలు బాధ్యతను ఒక్క తెలంగాణకే అప్పగించడం ఇప్పుడు రాష్ట్ర వ్యవసాయ రంగంలో కలకలం రేపుతోంది. మూడేళ్లలో తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం 16 లక్షల ఎకరాల మేర పెరిగి, ప్రస్తుతం 133 లక్షల ఎకరాలకు చేరుకుంది. ఏటా సుమారు 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. యాంత్రీకరణ పెరగడం, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఉండటంతో పాటు రేవంత్ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ. 500 బోనస్ పథకం రైతులకు వరిపై మరింత మక్కువ పెంచింది. ఫలితంగా కేంద్ర గోదాముల్లో ధాన్యం నిల్వలు నిండిపోయి, కొత్త పంటను నిల్వ చేసేందుకు స్థలం లేని పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగానే ప్రతి ఏటా 5 లక్షల ఎకరాల చొప్పున వరిని తగ్గించాలని కేంద్రం మార్గదర్శకాలు జారీ చేసిందిరాష్ట్రంలో ఒకవైపు వరి నిల్వలు పేరుకుపోతుంటే, మరోవైపు పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల కొరత తీవ్రంగా వేధిస్తోంది. మన అవసరాలకు సరిపడా ఇవి ఇక్కడ ఉత్పత్తి కాకపోవడంతో మహారాష్ట్ర, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. అందుకే వరిని తగ్గించి, ఆ భూముల్లో ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు , వాణిజ్య పంటలు వేయడం ద్వారా రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించవచ్చని కేంద్రం సూచిస్తోంది. దశాబ్దాలుగా వరి సాగుకే అలవాటు పడిన రైతులకు ఇది పెద్ద పరీక్షగా మారనుంది. వరి పంటకు ఉన్న మార్కెటింగ్ సౌకర్యం, నీటి లభ్యత ఇతర పంటలకు ఉంటుందా? అన్నది రైతుల ప్రధాన సందేహం. కేవలం ఆదేశాలతోనే వరి సాగు తగ్గదని, ప్రత్యామ్నాయ పంటలకు గ్యారెంటీ ధర స కొనుగోలు భరోసా కల్పిస్తేనే ఈ లక్ష్యం సాధ్యమవుతుందని వ్యవసాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. కేంద్రం నిర్దేశించిన ఈ భారీ టార్గెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. వరి తగ్గించి ఇతర పంటల వైపు రైతులను మళ్లించడం వల్ల మార్కెట్‌లో సమతుల్యత వస్తుందని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులను ఒప్పించడం అంత సులభం కాకపోవచ్చు. ఏదేమైనా, తెలంగాణ వ్యవసాయం ఇప్పుడు వరి నీడ నుంచి బయటకు వచ్చి వాణిజ్య బాట పట్టాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది.



# తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

**హైదరాబాద్ :** ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని గుర్తు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా వరి కొనుగోళ్లు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు.రైతులను ఆదుకుంటామంటూ బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో నాటకీయ నిరసనలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల విధానం ప్రకారమే తాము ధాన్యాన్ని సేకరిస్తున్నామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యాసంగి సీజన్ పంటలో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇందులో కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని ముందే చెప్పిందని వెల్లడించారు. మిగిలిన అదనపు ధాన్యాన్ని రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే అప్పు చేసి మరి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ యాసంగి పంటలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికే రూ.13,050 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక లారీలను, అలాగే ఇతర ఫ్యాక్టరీల్లో నడిచే భారీ వాహనాలను కూడా ధాన్యం సేకరణకు ఉపయోగించాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం వాహనాలను కేటాయించాలని ఆయా యాజమాన్యాలను కోరినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతం హమాలీల కొరత కొంత వేధిస్తోందని, బీహార్, బెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులపైనే ఇందుకు ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోందని మంత్రి వివరించారు. ఈ ఇబ్బందులను కూడా అధిగమించి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.




## కల్లూరు మున్సిపాలిటీలో కోతులు, కుక్కల స్వైర విహారం

**భయభ్రాంతులకు గురవుతున్న మున్సిపాలిటీ ప్రజలు**

**ఖమ్మం,మే29(సూర్యరేఖ):** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో కోతుల, కుక్కల స్వైర విహారం బాల విద్యా నికేతన్ స్కూల్ సమీపంలో ఇద్దరిని గ్రామ సింహాలు గాయపరిచాయి. ఇండ్లలోనికివానర సమూహం చొరబడి బీభత్సం సృష్టించినా నిమ్మకునీరెత్తినట్లున్న ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.



## హామీ నుంచి జలధార వరకు..

**గాయంతి సంఘంలో కాంగ్రెస్ మాట నిలబెట్టింది..**

**బోరు బావితో బంధం మరింత బలంగా..**

**ఎమ్మెల్యే రోహిత్ రావుకు గాయంతి సంఘం కృతజ్ఞత అభివందనం..**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నేత...గాయంతి సంఘంలో జలధారల సంబరం.**



**రామాయంపేట,మే29(సూర్యరేఖ)** ఎన్నికల వేళ ఇచ్చిన హామీని కార్యరూపంలో చూపిస్తూ ప్రజల గుండెల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్థానం సంపాదించుకున్నారు.రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో గాయంతి యాదవ సంఘానికి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా బోరు బావి తవ్వకం విజయవంతంగా పూర్తికావడంతో కాలనీ అంతా ఆనందోత్సాహాలతో మునిగిపోయింది.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గాయంతి సంఘ సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాలతో చేపట్టిన ఈ కార్యక్రమానికి రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు,వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్ సంఘ స్థలాన్ని స్వయంగా సందర్శించి అవసరమైన సూచనలు అందించారు.అనంతరం శుక్రవారం ఉదయం 8:30 గంటలకు రామాయంపేట మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్,యువ నాయకుడు పుట్టి సందీప్ గాయంతి యాదవ సంఘంలో కొబ్బరికాయ కొట్టి బోరు తవ్వే యంత్రాన్ని ప్రారంభించారు.బోరు తవ్వకం ప్రారంభమైన కొద్ది సేపటికే పుష్కలంగా నీళ్లు రావడంతో సంఘ సభ్యులు,కుల పెద్దలు,యువకులు,కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నీటి జలధారలను చూసిన మహిళలు ఆనందంతో చప్పట్లు కొడుతూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో రోజుల సమస్యకు పరిష్కారం దొరకడంతో గాయంతి సంఘంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ... "మాట ఇచ్చి మరచిపోయే నాయకులు చాలామందే ఉంటారు.కానీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ప్రజల అవసరాన్ని అర్థం చేసుకుని వెంటనే స్పందించిన నాయకుడు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గాయంతి యాదవ సంఘం పూర్తి మద్దతుగా నిలుస్తుంది" అని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మరోసారి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## జూన్ 5 తరువాతే తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

**హైద్రాబాద్ :** ఈసారి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. జూన్ 4, 5 తేదీల్లో కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ ముందుగా అంచనా వేసినప్పటికీ దానికి భిన్నంగా రుతుపవనాల కదలికలు ఉన్నాయి. గతేడాది మే 24న కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు అప్పటి అంచనా కంటే 8 రోజులు ముందే ప్రవేశించాయి. 2025లో మే 26న తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.ఎల్?నినో ప్రభావంతో ఈ ఏడాది వానాకాలం కొంత ఆలస్యంగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకుతాయని తెలుస్తోంది. భారతదేశ దక్షిణ ప్రాంతాన్ని ఈ నెల 25న తాకుతాయని వాతావరణ శాఖ తొలుత అంచనా వేసినా ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రుతుపవనాల కదలికల్లో వేగం అధికంగా తగ్గింది.శ్రీలంక వరకు వచ్చి-- ఇప్పటి వరకు హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన పవనాలు శ్రీలంక సగం వరకు వచ్చి ఆగిపోయాయి. ఈ ఏడాది వానాకాలంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. సాధారణంగా అయితే మే నెల చివరికల్లా తెలంగాణ రాష్ట్రాన్ని రుతుపవనాలు చేరుకోవాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో జూన్? 5వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య రావొచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల వర్షాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

## నిమ్స్‌లో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య సేవలు

**రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే పరీక్ష ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితం చేయనున్నారు.**

**హైద్రాబాద్ :** హైదరాబాద్?లోని ఇన్?స్టిట్యూట్? ఆఫ్? మెడికల్? సైన్సెస్? లో అత్యాధునిక వైద్య సేవల విస్తరణ వేగం అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. దిల్లీ ఎయిమ్స్? స్థాయిలో నిమ్స్? సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. సేవల ఆధునికీకరణతోపాటు పరిశోధనలకు పెద్దపేట వేయనున్నారు. రేవంత్?రెడ్డి సూచనలతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్? రాజనర్సింహా తరచూ అధికారులతో సమీక్షిస్తూ నిమ్స్?కు ఆధునిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వ బడ్జెట్?, సీఎస్?ఆర్? తదితర వనరుల ద్వారా సమకూరిన నిధుల్లో రూ.150 కోట్లకు పైగా వెచ్చించి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు

## బిజినెస్

## రిలయన్స్ ఫౌండేషన్ సేవ.. కోట్లాది జీవితాల్లో మార్పు!



నీతా అంబానీ సారథ్యంలోని రిలయన్స్ ఫౌండేషన్ 2025–26 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) ఖర్చులను గణనీయంగా పెంచింది. సామజిక కార్యక్రమాల కోసం ఏకంగా రూ.2248 కోట్లు ఖర్చు చేసింది. ఇది గత సంవత్సరం (రూ.2156 కోట్లు)తో పోలిస్తే సుమారు రూ.100 కోట్లు ఎక్కువ. కోవిడ్ తర్వాత కాలం నుంచి ఇప్పటివరకు రిలయన్స్ ఫౌండేషన్ మొత్తం సీఎస్ఆర్ ఖర్చు రూ.9,500 కోట్లు దాటింది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 9.7 కోట్ల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రయోజనం చేకూరింది. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ జీవనంలో వచ్చిన మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉదాహరణకు.. గ్రామీణ ప్రాంతాల్లోని ఒక డెయిరీ రైతు ఆదాయం గణనీయంగా పెరిగి రెండింతలయింది. అంతే కాకుండా.. విద్యార్థుల భవిష్యత్ కోసం స్కాలర్‌షిప్ సదుపాయాలను అందిస్తున్నారు. 2020–21లో ప్రారంభమైన రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ కార్యక్రమం ప్రతి సంవత్సరం సుమారు 5,100 మంది విద్యార్థులకు ఉపయోగపడుతోంది. వీరిలో చాలామంది మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందారు. వారి కుటుంబాల ఆర్థిక స్థితిలో పురోగతికి సహాయపడుతున్నారు. ఇది సమాజంలో దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన అంశంగా నిపుణులు చెబుతున్నారు. మహిళా సాధికారత విషయంలో కూడా స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయి. డిజిటల్ లిటరసీ, ఆర్థిక అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళల్లో 75% మందికి ఆర్థిక నిర్ణయాలపై విశ్వాసం పెరిగింది. సగం మంది కుటుంబ ఆర్థిక నిర్ణయాల్లో మరింతగా పాల్గొంటున్నారు. జంతు సంరక్షణ రంగంలో వంతారా ద్వారా ఇప్పటివరకు 1.5 లక్షలకు పైగా జంతువులకు సంరక్షణ అందించారు. దీనికిగాను అనంత్ అంబానీకి 2025లో గ్లోబల్ హ్యూమానిటేరియన్ అవార్డు లభించింది. నీతా అంబానీకి కూడా అంతర్జాతీయ స్థాయిలో హ్యూమానిటేరియన్ అవార్డులు వచ్చాయి. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. పాడి రైతుల రోజువారీ పాలు ఉత్పత్తి 6.14 లీటర్ల నుంచి 10.37 లీటర్లకు పెరిగింది. వారి వార్షిక ఆదాయం సుమారు 64.6% పెరిగింది. మొత్తం కుటుంబ ఆదాయం కూడా సుమారు 56% వరకు పెరిగింది. ప్రకృతి విపత్తుల సమయంలో కూడా ఫౌండేషన్ సేవలు అందించింది. ఆంధ్రప్రదేశ్ తీరంలో వచ్చిన తుపాను హెచ్చరికల సమయంలో ముందస్తు సమాచారం ఇచ్చి మత్స్యకారులు, రైతులను అప్రమత్తం చేసింది. ఈ సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి గుర్తింపు కూడా లభించింది. ఇలా రిలయన్స్ ఫౌండేషన్ సామజిక కార్యక్రమాల కోసం ప్రతి ఏటా భారీ మొత్తంలో ఖర్చు చేస్తోంది.

# భారతీయ స్టాక్ మార్కెట్లు భారీగా పతనం..

## 1100 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్.. రూ.5 లక్షల కోట్లు నష్టం




భారతీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీగా పతనమయ్యాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన ట్రేడింగ్ చివరికి అమ్మకాల ఒత్తిడి కారణంగా భారీనష్టాల్లో ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 1,092.06 పాయింట్లు (1.44 శాతం) నష్టపోయి 74,775.74 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఇంట్రాడేలో 76,220.02 పాయింట్ల గరిష్టాన్ని తాకినప్పటికీ చివరికి నష్టాల్లో ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 359.40 పాయింట్లు (1.50 శాతం) నష్టపోయి 23,547.75 వద్ద ముగిసింది. దేశంలో ఇన్వెస్టర్ల సంపద ఈ ఒక్కరోజే దాదాపు రూ.5 లక్షల కోట్లు నష్టపోయింది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లుగా ఉంది. దేశంలో రుతుపవనాల రాక ఆలస్యం కానుందనే వార్తలు, అమెరికా--ఇరాన్ మధ్య శాంతి చర్చలు కొలిక్కి రాకపోవడం మార్కెట్ పతనానికి ప్రధాన కారణాలు. దేశంలో రుతపవనాలు ఆలస్యమైతే వర్షాలు సరిగ్గా కురవవు. దీనివల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం మార్కెట్‌ను దెబ్బతీసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభాలు చవిచూడగా, మిగతా షేర్లు భారీగా నష్టపోయాయి. వాటిలో మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ఎక్కువగా నష్టాలు చవిచూశాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారక విలువ 95.05గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడాయిల ధర 91.40 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర 4530 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# రూ.1.4 కోట్ల బిల్లు కస్టమర్లకు వాపస్!



వ్యాపారంలో లాభాల కంటే వినియోగదారుల నమ్మకమే ముఖ్యమని బార్బెక్యూ రెస్టారెంట్ తెలిపింది. తాము అందించిన ఆహారం సొంత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేదని గ్రహించిన సదరు యాజమాన్యం.. ఏకంగా కస్టమర్లకు సుమారు రూ.1.4 కోట్లు (1,62,000 అమెరికన్ డాలర్లు / 1.1 మిలియన్ యువాన్లు) తిరిగి చెల్లించింది. కస్టమర్ల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకపోయినా సంస్థే స్వయంగా ముందడుగు వేసి ఈ నిర్ణయం తీసుకుంది. 'ది సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' నివేదిక ప్రకారం.. చైనావ్యాప్తంగా 142 అవుట్‌లెట్లతో విస్తరించిన ప్రసిద్ధ బ్రాండ్ 'వెరీ లాంగ్ అగో లాంబ్ స్కేవర్స్' ఈ నిర్ణయాన్ని తీసుకుంది.

**అసలేం జరిగింది? గ్రిల్లింగ్‌లో లోపమే కారణమా?**

ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో కంపెనీకి చెందిన 24 అవుట్‌లెట్లలో దాదాపు 48,000 టేబుల్స్ వద్ద భోజనం చేసిన కస్టమర్లను రెస్టారెంట్ యాజమాన్యం ఈ నెల ప్రారంభంలో స్వయంగా సంప్రదించింది. అంతర్గత నాణ్యత సమీక్షలో ఒక షాకింగ్ నిజం బయటపడటమే దీనికి కారణం. ఆ సమయంలో కొత్తగా ప్రవేశపెట్టిన గ్రిల్లింగ్ పరికరాల్లో ఉష్ణోగ్రత స్థిరంగా లేకపోవడం వల్ల, మటన్ కబాబ్‌లు ఆశించిన స్థాయిలో గ్రిల్ కాలేదని కంపెనీ గుర్తించింది. కస్టమర్ల నుంచి అధికారికంగా ఎలాంటి ఫిర్యాదులు రానప్పటికీ తమ బ్రాండ్ విలువలకు కట్టుబడి సదరు మటన్ స్కేవర్ల ధరలో 50 శాతం మొత్తాన్ని ఖాతాదారులకు రీఫండ్ చేసింది.

**నిజాయితీయా? మార్కెటింగ్ జిమ్మిక్కా?**

ఈ భారీ వాపసు కార్యక్రమం నెట్టింట వైరల్‌గా మారడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'లాభాల కంటే కస్టమర్ల సంతృప్తికే ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించిన రెస్టారెంట్ నిజాయితీ అమోఘం' అని మెజారిటీ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, మరికొందరు మాత్రం ఇది బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుకోవడానికి, పబ్లిసిటీ కోసం ప్లాన్ చేసిన ఒక తెలివైన మార్కెటింగ్ వ్యూహం కావచ్చునని సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# గిల్ గర్జన.. శుభ్‌మన్ సూపర్ సెంచరీ

## స్పోర్ట్స్

**ఫైనల్లో గుజరాత్**
**క్వాలిఫయర్–2లో రాజస్థాన్ ఓటమి**
**వైభవ్ మెరుపులు వృథా**



**ముల్లన్‌పూర్ :** ఐపీఎల్19వ సీజన్‌లో బేబీ బాస్ వైభవ్ సూర్యవంశీ (47 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 96) మెరుపులకు.. రాజస్థాన్ రాయల్స్ పోరాటానికి తెరపడింది. 15 ఏండ్ల ఈ యువ కెరటం ఆడిన మరో అద్భుత ఇన్నింగ్స్ ఆ జట్టును ఫైనల్ చేర్చలేకపోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (53 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 104) క్లాసిక్ సెంచరీతో చేసిన గర్జనకు తోడు సాయి సుదర్శన్ (32 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 58) సత్తా చాటడంతో రాజస్థాన్‌కు చెక్ పెట్టిన గుజరాత్ టైటాన్స్ మూడోసారి తుదిపోరుకు దూసు కెళ్లింది. శుక్రవారం జరిగిన క్వాలిఫయర్–2లో జీటీ 7 వికెట్ల తేడాతో రాయల్స్‌ను చిత్తు చేసింది. ఆర్ఆర్ ఇచ్చిన 215 టార్గెట్‌ను 18.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో 214/6 స్కోరు చేసింది. వైభవ్‌తోపాటు జడేజా (45నాటౌట్) చివర్లో ఫెరీరా (11 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 38 నాటౌట్) కూడా రాణించారు. హోల్డర్, రబాడ చెరో రెండు వికెట్లు తీశారు. గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్లో ఆర్సీబీతో జీటీ అమీతుమీ తేల్చుకోనుంది.

**కెప్టెన్ గిల్ ముందుండి...**

క్వాలిఫయర్–1లో తేలిపోయిన గుజరాత్ టాపార్డర్ ఈసారి అద్భుతంగా ఆడింది. ఓపెనర్లు సుదర్శన్, గిల్ తొలి వికెట్‌కు 167 రన్స్ జోడించి ఫైనల్‌కు బాట వేశారు. భారీ ఛేదనలో క్లాసిక్ షాట్లతో హోరెత్తించారు. ఏ ఒక్క బౌలర్‌ను వదలకుండా శిక్షించి ఛేజింగ్‌ను వన్‌సైడ్ చేశారు. ఫామ్‌లో ఉన్న ఆర్చర్ తొలి ఓవర్లోనే చెరో రెండు ఫోర్లతో తమ ఉద్దేశం ఏంటో చెప్పారు. ఆర్చర్‌ను టార్గెట్ చేసిన గిల్ మరో రెండు ఫోర్లు రాబడితే.. బర్గర్, తుషార్‌కు సుదర్శన్ రెండేసి బౌండరీలతో స్వాగతం పలికాడు. ఓపెనర్ల జోరుకు పవర్‌ప్లేను 69/0తో ముగించింది. ఆ తర్వాత గిల్‌గేరు మార్చి మరింత స్పీడు పెంచారు. తుషార్ వేసిన తొమ్మిదో ఓవర్లో 6,4,4 బాది 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకోవడంతో పాటు స్కోరు వంద దాటించాడు. పదో ఓవర్లో బంతిని అందుకున్న జడేజాను 6,6,4తో శిక్షించడంతో స్టేడియం హోరెత్తింది. కెప్టెన్‌ను చూసి సుదర్శన్ సైతం వేగం అందుకున్నాడు. యశ్‌రాజ్ బౌలింగ్‌లో తొలి సిక్స్ కొట్టి అర్ధ శతకం అందుకున్నాడు. ఈ జోరు చూస్తుంటే ఇద్దరే లక్ష్యాన్ని కరిగించేలా కనిపించారు. కానీ, బ్రిజేశ్ వేసిన 13వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన సాయి.. ఐదో బాల్‌ను కట్ షాట్‌తో బౌండరీకి పంపే ప్రయత్నంలో జారి పోయిన బ్యాట్ వికెట్లపై పడటంతో గత మ్యాచ్ మాదిరిగా హిట్ వికెట్‌గా ఔటయ్యాడు. జడ్డూ బౌలింగ్‌లో ఎక్స్‌ట్రా కవర్ మీదుగా ఫోర్ కొట్టి సెంచరీ (47 బంతుల్లో) పూర్తి చేసుకున్న గిల్‌ను తర్వాతి ఓవర్లో ఆర్చర్ ఎల్బీ చేసినా అప్పటికే మ్యాచ్ జీటీ చేతుల్లోకి వచ్చేసింది. తెవాటియా (17 నాటౌట్), సుందర్ (16), బట్లర్ (9 నాటౌట్) లాంఛనం పూర్తి చేశారు.

**పట్టువదలని సూర్యవంశీ**

తన స్టయిల్‌కు భిన్నంగా పరిస్థితులకు తగ్గట్టుగా ఆడిన వైభవ్ ముందుండి నడిపించగా.. చివర్లో ఫెరారీ మెరుపు బ్యాటింగ్‌తో రాజస్థాన్ మంచి స్కోరు చేసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు వచ్చిన ఆ టీమ్‌కు ఆరంభంలోనే వరుస ఎదురుదెబ్బలు తగిలాయి. సిరాజ్ తొలి ఓవర్లోనే ఓపెనర్ జైస్వాల్ (1)ను ఔట్ చేయగా.. రెండో ఓవర్లో జురెల్ (7)ను రబాడ వెనక్కుపంపడంతో ఆర్ఆర్ 9/2తో నిలిచింది. అయితే నాలుగో నంబర్‌లో వచ్చిన జడేజాతో కలిసి వైభవ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యత తీసుకున్నారు. పిచ్ నుంచి అంతగా సహకారం లేకపోవడం.. ప్రత్యర్థి పేసర్లు షార్ట్ పిచ్ బాల్స్, బౌన్సర్లతో పరీక్షిస్తుండగా.. వైభవ్ తన శైలికి భిన్నంగా జాగ్రత్తగా ఆడుతూనే చెత్త బాల్స్‌ను మాత్రం శిక్షించాడు. సిరాజ్ వేసిన మూడో ఓవర్లోనే మూడు ఫోర్లు కొట్టిన అతను రబాడ వేసిన 153 కి.మీ స్పీడ్ బంతిని స్ట్రెయిట్ సిక్స్‌గా కొట్టడం ఇన్నింగ్స్‌కే హైలైట్. మరో ఎండ్‌లో జడేజా కూడాక్రమం తప్పకుండా బౌండరీలు రాబట్టడంతో పవర్‌ప్లేను రాజస్థాన్ 70/2తో ముగించింది.

చేతి నొప్పి కారణంగా జడేజా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. తొమ్మిదో ఓవర్లో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ పరాగ్ (11) 4,6 కొట్టి ఔటయ్యాడు. అతనితో పాటు షనక (3)ను హోల్డర్ పెవిలియన్ చేర్చగా.. మధ్యలో ప్రసిధ్ బౌలింగ్‌లో వైభవ్ ఇచ్చిన క్యాచ్‌ను సుదర్శన్ డ్రాప్ చేశాడు. అప్పటికి 46 రన్స్ వద్ద ఉన్న వైభవ్ ఈ చాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాడు. ప్రసిధ్ బౌలింగ్‌లో ఆర్చర్ (7) కీపర్‌కు చిక్కడంతో 118/5తో నిలిచిన జట్టును సూర్యవంశీ ఆదుకున్నాడు. 31 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న అతను మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చిన జడేజా తోడుగా స్పీడు పెంచాడు. రబాడ, సిరాజ్ ఓవర్లలో ఒక్కో సిక్స్ కొట్టిన వైభవ్.. హోల్డర్ వేసిన 16వ ఓవర్లో 4,6,6తో స్కోరు 150 దాటించాడు. ఆపై స్పిన్నర్ సుందర్‌ను రెండు సిక్సర్లతో శిక్షించిన వైభవ్ సెంచరీ చేసేలా కనిపించాడు. కానీ, 18వ ఓవర్లో రబాడ షార్ట్ పిచ్ బాల్‌ను అప్పర్ కట్ షాట్ ఆడిన సూర్య.. ప్రసిధ్‌కు క్యాచ్ ఇచ్చి నిరాశగా వెనుదిరిగాడు. ప్రసిధ్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు, స్పిన్నర్ రషీద్ వేసిన ఆఖరి ఓవర్లో నాలుగు సిక్సర్లతో విరుచుకుపడిన ఫెరీరా జట్టుకు మంచిస్కోరు అందించాడు.

**సంక్షిప్త స్కోర్లు**

రాజస్థాన్: 20 ఓవర్లలో 214/6 (వైభవ్ 96, జడేజా 45 నాటౌట్, హోల్డర్ 2/27, రబాడ 2/35);

గుజరాత్: 18.4 ఓవర్లలో 219/3 (గిల్ 104, సుదర్శన్ 58, ఆర్చర్ , బర్గర్1/35)


1 ఒక సీజన్‌లో 700 పరుగులు పూర్తి చేసిన తొలి అన్‌క్యాప్డ్ ప్లేయర్ వైభవ్. 2023లో జైస్వాల్ సాధించిన 625 పరుగుల రికార్డును అధిగమించాడు.

19 19 ఈ సీజన్ ప్లేఆఫ్స్ రెండు మ్యాచ్‌ల్లో వైభవ్ కొట్టి సిక్సర్లు, ఒక ఎడిషన్ ప్లేఆఫ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా వృద్ధిమాన్ సాహా ( 2014లో 11) రికార్డును దాటేశాడు.

521 ఈ ఐపీఎల్ పవర్‌ప్లేలో వైభవ్ సూర్యవంశీ చేసిన రన్స్. ఒక సీజన్‌లో అత్యధిక పవర్ ప్లే రన్స్ చేసిన బ్యాటర్‌గా 2016లో వార్నర్ నెలకొల్పిన 467 పరుగుల రికార్డును బద్దలు కొట్టాడు.

5 ఐపీఎల్‌లో గిల్‌కు ఇది ఐదో సెంచరీ. కెప్టెన్‌గా రెండోది.

## జొకోవిచ్‌కు షాక్



పారిస్ : ఫ్రెంచ్ ఓపెన్‌లో మరో సంచలనం. సెర్బియా లెజెండరీ ప్లేయర్ నొవాక్ జొకోవిచ్ అనామక ఆటగాడి చేతిలో ఓడి మూడో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. తొలి రెండు సెట్లు గెలిచి 2–0తో నిలిచిన దశలో వరుసగా మూడు సెట్లు కోల్పోయి అనూహ్యంగా ఓడిపోయాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో 28వ సీడ్ జావో ఫోన్సెకా (బ్రెజిల్) 4–6, 4–6, 6–3, 7–5, 7–5తో మూడో సీడ్ జొకోవిచ్‌కు షాకిచ్చాడు. స్పెయిన్ ఆటగాడు పాబ్లో కారెనో బుస్టా 7–6 (0), 7–5, 3–6, 6–4తో అర్జెంటీనా ప్లేయర్ తిరాంతెను ఓడించగా.. రుబ్లెవ్ 7–5, 7–6 (7/2), 7–6 (7/2)తో నునో బోరగ్స్‌పై విజయం సాధించాడు. మహిళల సింగిల్స్ మూడో రౌండ్‌లో పోలెండ్ స్టార్ స్వియాటెక్ 6–4, 6–4తో మగ్దా లినెట్‌ను ఓడించగా.. ఏడో సీడ్ స్వితోలినా 6–2, 6–3తో కార్పాచ్‌పై, ఎనిమిదో సీడ్ ఆంద్రీవా 6–4, 6–2తో మేరీ బౌజ్కోవాపై నెగ్గి ముందంజ అయితే, అన్‌సీడెడ్ టీచ్‌మన్ 6–1, 7–5తో గత సీజన్ రన్నరప్ కరోలినా ముచోవాకు షాకిచ్చింది.



# అయిదుగురు హీరోయిన్లతో సినిమా?

గమ్యం, వేదం, కృష్ణంవందే జగద్గురుమ్, కంచె వంటి గొప్ప సినిమాలను తెరకెక్కించి అభిరుచి గల దర్శకుడిగా కితాబులందుకున్నారు దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. సందేశాత్మక కథలకు వాణిజ్యఅంశాలను జోడించి జనరంజక చిత్రాలను అందించడం క్రిష్ ప్రత్యేకత. అయితే.. గత కొన్నేళ్లుగా క్రిష్ కెరీర్ సరైన ట్రాక్‌లో లేదు. ఎన్టీయార్ కథానాయకుడు, మహానాయకుడు, కొండపొలం, ఘాటీ చిత్రాల ఫలితాలు ఆయన కెరీర్‌పై తీవ్రమైన ప్రభావాన్నే చూపాయి. అందుకే.. గత వైభవాన్ని దక్కించుకునేందుకు ఈ సారి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళు_తున్నారట క్రిష్.

ఈ సారి కాస్టింగ్‌పై కాకుండా కథపైనే ఎక్కువ శ్రద్ధపెట్టి, ఓ విభిన్నమైన కాన్సెప్ట్‌ని ప్రేక్షకులకు అందించే ప్రయత్నాల్లో ఆయన బిజీగా ఉన్నారట. అయిదుగురు అమ్మాయిల నేపథ్యంతో కూడిన ఓ కథను ఆయన ప్రస్తుతం తెరకెక్కిస్తున్నట్టు తెలిసింది. ఈ అయిదు ప్రధాన భూమికలకు అయిదుగురు యంగ్ హీరోయిన్లను ఎంపిక చేసినట్టు వినికిడి. ఇప్పటికే ఎలాంటి హడావిడి లేకుండా చిత్రీకరణ కూడా మొదలైంది. క్రిష్ గత చిత్రాల మాదిరిగానే ఆలోచింపజేసే కథ, కథనాలతో ఈ సినిమా ఉంటుందట. ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై రాజీవ్‌రెడ్డి, జాగర్లమూడి సాయిబాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




# పెద్ది మేకర్స్ అలర్ట్.. ఆ ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు..!

రామ్ చరణ్ పెద్ది మేకర్స్ రిలీజ్‌కు ముందు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే మూవీ పైరసీ, లీక్ విషయంలో మద్రాస్ హైకోర్ట్‌ను ఆశ్రయించగా.. వీరికి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు, పాటలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, ప్రసారం చేయడం, కాపీ చేయడాన్ని నిరోధిస్తూ న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీంతో ముందస్తు లీక్‌లు కాకుండా చర్యలకు మార్గం సుగమమైంది. తాజాగా పెద్దిపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలకు దిగింది. ఈ సినిమాపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరిపై కేసు నమోదైనట్లు తెలుస్తోంది. గుంటూరు, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు కావాలనే నెగెటివ్ ప్రచారం చేస్తున్నట్లు పెద్ది టీమ్ దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులకు మేకర్స్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు సోషల్ మీడియా కార్యకలాపాలపై పెద్ది మూవీ టీమ్ కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న పెద్ది మూవీ జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.



# ఈ అభిమానం ఇలాగే ఉండాలి

శ్రద్ధాకపూర్ కొత్త రికార్డును నమోదు చేసింది. మే 2026 లెక్కల ప్రకారం ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన కథానాయికగా ఆమె అవతరించింది. తాజాగా బయటకొచ్చిన అత్యధిక ఫాలోవర్లు కలిగిన టాప్ హీరోయిన్ల అధికారిక ఇన్‌స్టా జాబితాలో, మిగతా స్టార్ హీరోయిన్లందరినీ వెనక్కి నెట్టి, ఏకంగా 93 మిలియన్లు అనగా, 9కోట్ల 3లక్షల ఫాలోవర్లతో టాప్‌లో నిలిచింది శ్రద్ధాకపూర్. ఈ పోటీలో శ్రద్ధాకు.. ప్రియాంక చోప్రా గట్టి పోటీనే ఇచ్చింది. 92 మిలియన్ల ఫాలోవర్లతో ఆమె రెండో స్థానంలో నిలవడం విశేషం. ఈ విజయంపై ఇన్‌స్టా ద్వారా శ్రద్ధా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'మీ అభిమానమే నాకు కొండంత బలం. ఈ అభిమానం కలకాలం ఇలాగే ఉండాలి' అని పేర్కొన్నది. ఎప్పటికప్పుడు మారే ఈ నంబర్ల రేస్‌లో ఈసారి మాత్రం శ్రద్ధా కపూర్ నంబర్‌వన్ అనిపించుకుంది. వచ్చే ఏడాది ఈ స్థానంలో మరో హీరోయిన్ ఉండొచ్చు.



# విజయ్ దేవరకొండ బాలీవుడ్ చిత్రం?

పాన్ ఇండియా సినిమాల ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు సుపరిచితుడయ్యారు అగ్రహీరో విజయ్ దేవరకొండ. తాజా సమాచారం ప్రకారం ఆయన తొలి హిందీ స్ట్రెయిట్ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నట్లు తెలిసింది. వైవిధ్య చిత్రాల దర్శకుడు విక్రమ్ కె కుమార్ డైరెక్షన్‌లో విజయ్ దేవరకొండ ఓ చిత్రాన్ని చేయబోతున్నారని గతకొంతకాలంగా వార్తలొస్తున్నాయి. యూవీ క్రియేషన్స్ ఈ సినిమా నిర్మాణం చేపట్టనుందని ప్రచారం జరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ తెరకెక్కించనుందని సమాచారం. ఇటీవల ముంబయిలోని ఆ సినిమా ఆఫీసులో విజయ్ దేవరకొండ, విక్రమ్ కె కుమార్ ఇద్దరూ కనిపించడంతో ఈ వార్తలకు మరింతగా బలం చేకూరినట్లయింది. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నదని, ఓ యూనివర్సల్ కాన్సెప్ట్‌తో దర్శకుడు విక్రమ్ కె కుమార్ ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారని సమాచారం. అయితే ఈ విషయంలో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'రణబాలి' 'రౌడీ జనార్ధన' చిత్రాల షూటింగ్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ ఏడాదిలోనే ఇవి ప్రేక్షకుల ముందుకురానున్నాయి.

# ఈ ప్రేమకథ 'రోమాంచకం'



అర్జున్ రెడ్డి, కబీర్‌సింగ్, యానిమల్ వంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్స్‌ను అందించిన నిర్మాణ సంస్థ భద్రకాళీ పిక్చర్స్ తెరకెక్కిస్తున్న తాజా తెలుగు చిత్రానికి 'రోమాంచకం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని ఆయన సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. సుమంత్ ప్రభాస్, అనంతిక సనీల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ సినిమా ద్వారా వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. శుక్రవారం ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్ అండ్ పొయెటిక్ ఫీల్‌తో పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ట్యాగ్‌లైన్ కథపై ఆసక్తినిరేకెత్తిస్తున్నది. నవ్యత కలబోసిన ప్రేమకథా చిత్రమిదని, త్వరలో మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని మేకర్స్ తెలిపారు. ఉపేంద్ర లిమయె, వెంకటేష్ కాకుమాను, నరేంద్ర రవి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వాసుకి వైభవ్, సమర్పణ: సందీప్‌రెడ్డి వంగా, నిర్మాత: ప్రణయ్ రెడ్డి వంగా, రచన-దర్శకత్వం: వేణుగోపాల్ రెడ్డి.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713